# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
6-9-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 164

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ఇక మంత్రివర్గ ప్రక్షాళన!

తెలంగాణ సీఎంకు హై కమాండ్ పూర్తి స్వేచ్ఛ

క్యాబినెట్లో సగానికి పైగా మంత్రులకు ఉద్వాసన

కొత్త టీం తో రంగంలోకి రేవంత్



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామాలు. కొండా సురేఖ మంత్రివర్గం నుంచి తొలగింపు తర్వాత.. సామాజిక సమీకరణలను బ్యాలెన్స్ చేసేందుకు మహిళా బీసీ నేతలకు నామినేటెడ్ పదవులు కల్పించారు. సురేఖ స్థానంలో మంత్రి పదవిని కూడా భక్తి చేయనున్నారని తెలుస్తోంది. అయితే పనిలో పనిగా క్యాబినెట్ సమూల ప్రక్షాళనకు రేవంత్ సర్కార్కు హై కమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. - మిగతా 3వ పేజీలో

# మంత్రివర్గంలోకి రాములమ్మ!

**సురేఖ ఖాళీ చేసిన పదవులు విజయశాంతికి..**



కాంగ్రెస్ పెద్దల కీలక నిర్ణయం

రేవంత్ సైతం సానుకూలం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :**
మంత్రి కొండా సురేఖ తన పదవిని కోల్పోయారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఆమెపై వేటు పడింది. ఏకంగా మంత్రివర్గం నుంచి ఆమె బర్తరఫ్ అయ్యారు. హై కమాండ్ పూర్తిగా స్వేచ్ఛ ఇవ్వడంతో రేవంత్ తొలగిస్తూ గవర్నర్ కు సిఫారసు చేశారు. ఆమెపై వేటు వేయడంతో రాజకీయంగా ఇబ్బందికర పరిణామాలు మారకుండా బీసీ మహిళా నేతలకు పెద్ద ఎత్తున నామినేటెడ్ పదవులు ఇచ్చారు.



# కెసిఆర్‌పై అనర్హత వేటు!

**శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేసే ప్రయత్నం**

**వ్యూహాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ విపక్ష నేత కేసిఆర్ పై అనర్హత వేటు పడుతుందా? కాంగ్రెస్ పార్టీ అంత సాహసం చేయగలదా? ఇప్పుడు తెలంగాణ రాజకీయం కేసిఆర్ అసెంబ్లీకి హాజరు కాకపోవడం చుట్టూ తిరుగుతోంది. శాసనసభకు హాజరు కాకుండా, ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వర్తించకుండా

2లో

# తెలంగాణకు భారీ ప్రాజెక్ట్!

**రూ.70 వేల కోట్ల పెట్టుబడితో టిసిఎస్ ఏఐ డేటా సెంటర్**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో భారీ పెట్టుబడిని సాధించింది. అంతర్జాతీయ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ హబ్ గా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రముఖ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సబ్సిడరీ సంస్థ అయిన హైపర్ వాల్ట్ భాగస్వామ్యంతో.. ఏకంగా 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో భారీ ఏఐ - రెడీ డేటా సెంటర్ క్యాంపస్ ను హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటుకు రంగం సిద్ధమైంది.

2లో

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు

ఆ ప్రతినిధులతో సీఎం రేవంత్ కీలక చర్చలు




**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** ఈ మెగా ప్రాజెక్టుకు సంబంధించి సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ అధికారులతో విస్తృతంగా చర్చించి కీలక ముందడుగు వేశారు. సరైన సమయంలో.. రాజకీయంగా

# రాజకీయాలకు అయ్యన్నపాత్రుడు గుడ్ బై!

2లో



**వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటన**

**ఇకపై విశ్రాంతి తీసుకుంటానని స్పష్టీకరణ**

**వచ్చే ఎన్నికల్లో నర్సీపట్నం నుంచి బరిలో చిన్న కుమారుడు**

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీ అసెంబ్లీ స్పీకర్, సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు తన రిటైర్మెంట్ను ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేది లేదని తేల్చి చెప్పారు. ప్రస్తుతం అయ్యన్నపాత్రుడు వయసు 70 సంవత్సరాలు. మరో మూడు సంవత్సరాలు పాటు ఎమ్మెల్యేగా చేయగలిగినది చేసి.. తరువాత క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకుంటానని స్పష్టమైన ప్రకటన చేశారు. తన పుట్టినరోజు వేడుకల్లో భాగంగా తన రిటైర్మెంట్ ను ప్రకటించారు. అయితే ఇప్పటికే అయ్యన్నపాత్రుడు రాజకీయ వారసుడు విజయ్ రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఇక ఆయన రెండో కుమారుడు వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉంది నర్సీపట్నం అసెంబ్లీ స్థానం నుంచి..

**గొప్ప విధేయత..**

తెలుగుదేశం పార్టీతో పాటు చంద్రబాబు నాయకత్వం పట్ల వీర విధేయతతో ఉంటుంది అయ్యన్నపాత్రుడు కుటుంబం. ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ తప్పించి మరో పార్టీలోకి వెళ్లలేదు అయ్యన్నపాత్రుడు.

# పాత బస్తీలో మళ్లీ ఎంబిటి!

ఉమ్మడి ఏపీలో చంద్రబాబు హయాంలో సత్తా చాటిన పార్టీ

కాలక్రమంలో నిర్వీర్యం


ఇప్పుడు మరోసారి పుంజుకునే ప్రయత్నం

జాగ్రత్త పడుతున్న అసదుద్దీన్ ఓవైసీ




**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో ఎంఐఎం పార్టీది ప్రత్యేక స్థానం. ముఖ్యంగా పాతబస్తీలో ఆ పార్టీ పాగా వేయడం వెనుక బలమైన వ్యూహామే ఉంది. ఆ పార్టీకి ఎంబిటి రూపంలో ఒక భయం ఉంది. ఒకప్పుడు మజ్లిస్ ఆధిపత్యాన్ని గండి కొడుతూ మజ్లిస్ బచావో.. తహ్రీక్ రూపంలో బలమైన రాజకీయ ప్రత్యర్థులు పుట్టుకొచ్చింది. నాడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు ఎంబీటీని ప్రోత్సహించారు. ఆ పార్టీ ఎంఐఎం కు సవాల్ విసురుతూ శాసనసభ స్థానాలను కూడా గెలుచుకుంది. అయితే ఇప్పుడు అదే ఎంబిటి పుంజుకునే పరిస్థితి పాతబస్తీలో కనిపిస్తోంది. అందుకే అధికార కాంగ్రెస్ పార్టీ సహకారంతో పాత బస్తీలో పట్టు చెదిరిపోకుండా గట్టి ప్రయత్నం చేయాలని అసదుద్దీన్ ఓవైసీ ఉన్నారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి ప్రాపకం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

2లో




# ఏపీలో ఇక 28 జడ్పీలు!

కొత్త జిల్లాల ప్రాతిపదికనే జిల్లా పరిషత్తులు

కూటమి ప్రభుత్వం కీలక ఆదేశాలు

ఈనెల 24 తో ముగియనున్న పాలకవర్గాల పదవీకాలం


# ఏపీలో ఉద్యోగులకు దసరా కానుక!

**12వ వేతన సవరణ కమిషన్ ఏర్పాటు**

**రెండు పెండింగ్ డిఏల చెల్లింపునకు అంగీకారం**

**పింఛనుదారుల సమస్యలు సైతం**

**సానుకూల నిర్ణయాలు తీసుకున్న సీఎం చంద్రబాబు**



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పింఛనుదారులకు గుడ్ న్యూస్. వారి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం దిశగా కూటమి

2లో

# భాగ్యనగరంలో వన్ వే ప్రయోగం సక్సెస్!

భాగ్యనగరంలో అత్యంత రద్దీ రోడ్లలో జూబ్లీహిల్స్ కేబీఆర్ పార్కు ఒకటి. అక్కడ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వన్వే నిబంధనను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఆగస్టు 18 నుంచి అక్కడ వన్ వే విధానం ప్రారంభం అయింది. దీంతో నిత్యం ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకునే వాహనదారులకు ఉపశమనం లభించింది.

ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ ల నిర్మాణం కోసం

కేబీఆర్ పార్కు చుట్టూ రెండు వారాలకు

పైగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

వాహనదారులకు తప్పిన ప్రయాణ భారం

దీనినే కొనసాగించాలంటూ విన్నపం






# కెసిఆర్‌పై అనర్హత వేటు!

జీతభత్యాలు పొందుతున్నారంటూ కాంగ్రెస్ పార్టీ హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నాకు పిలుపు ఇచ్చింది. కెసిఆర్ వెంటనే తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేయాలని.. లేకుంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని కాంగ్రెస్ స్పష్టం చేస్తోంది. ఈ పరిణామంతో కెసిఆర్ సభ్యత్వం, ఆయనపై అనార్హత వేటు పడే అవకాశాలపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది.

**సభకు రాకుండానే..**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రిగా రేవంత్ బాధ్యతలు స్వీకరించారు. ప్రతిపక్షానికి పరిమితం అయ్యింది గులాబీ పార్టీ. అయితే పార్టీ అధినేతగా ఉన్న కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికయ్యారు. కానీ ఆయన సభకు ఎప్పుడు హాజరు కావడం లేదు. కేటీఆర్ తో పాటు హరీష్ రావు అధికార పార్టీని గట్టిగానే ఎదుర్కొంటున్నారు. ఎప్పటికప్పుడు కేసీఆర్ సభకు హాజరు పై రకరకాల చర్చ నడుస్తూనే ఉంది. కానీ ఇప్పుడు మాత్రం అనర్హత వేటు పై పెద్ద చర్చ మొదలైంది. శాసనసభ నిబంధనలు, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 190 (4) ప్రకారం.. ఒక సభ్యుడు సభ అనుమతి లేకుండా వరుసగా 60 రోజులపాటు సమావేశాలకు హాజరు కాకపోతే.. ఆ స్థానాన్ని ఖాళీగా ప్రకటన చేసే అధికారం సభకు ఉంటుంది.

**అంతటి సాహసం చేయగలరా?**

సభకు హాజరు విషయంలో 60 రోజులు అంటే క్యాలెండర్ రోజులు కాకుండా.. అసెంబ్లీ సమావేశాలు జరిగిన రోజులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటారు. గైర్హాజరు సుదీర్ఘంగా కొనసాగినప్పుడు.. అధికార పక్షం ఈ నిబంధనను ఆసరాగా చేసుకుని స్పీకర్ ద్వారా కేసిఆర్ సభ్యత్వాన్ని రద్దు చేయించే ప్రక్రియను ప్రారంభించే అవకాశం లేకపోలేదు. అయితే అంతటి సాహసం కాంగ్రెస్ పార్టీ చేయగలదా అనేది ఇప్పుడు ప్రశ్న. కెసిఆర్ ను అనార్హుడిగా ప్రకటిస్తే గజ్వేల్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యం అవుతుంది. ఒకవేళ కెసిఆర్ అనర్హుడిగా ప్రకటిస్తే.. దానిని సెంటిమెంట్ గా మార్చేందుకు అవకాశం ఉంటుంది. అందుకే చట్టపరమైన అనర్హత వేటు వేసే కంటే.. ఆయన సభకు రాకపోవడాన్ని వ్యతిరేకంగా మార్చి రాజకీయ ఒత్తిడి పెంచడమే కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. అందుకే ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉంటూ సభకు హాజరు కాకపోవడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని కాంగ్రెస్ బలంగా ప్రచారం చేస్తోంది.

# ఏపీలో ఉద్యోగులకు దసరా కానుక!

ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సచివాలయంలో సుదీర్ఘంగా చర్చించి అనంతరం ముఖ్యమంత్రి కీలక వరాలు ప్రకటించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగం అని.. పరిపాలనలో వారి పాత్ర ఎంతో కీలకమని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ.. ఉద్యోగుల సంక్షేమం కోసం సాధ్యమైనంత మేర అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఉద్యోగులు ఎదురుచూస్తున్న 12వ వేతన సవరణ కమిషన్ ఏర్పాటుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. పెండింగ్లో ఉన్న రెండు డిఏలను 2026 అక్టోబర్ ఒకటి నుంచి చెల్లించనున్నట్లు ప్రకటించారు. నిజంగా ఇది ఉద్యోగులకు ఉపశమనం కలిగించే విషయమే. ఇటీవల ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు ఆందోళన చేస్తున్న క్రమంలోనే సీఎం చంద్రబాబు ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**సరెండర్ లీవ్స్ కు నగదు..**

మరోవైపు 2022 కు సంబంధించిన సరెండర్ లీవ్స్ నగదును వస్తున్న సంక్రాంతి నాటికి ఉద్యోగుల ఖాతాల్లో జమ చేసేందుకు కూడా అంగీకారం తెలిపింది రాష్ట్ర ప్రభుత్వం. శాంతిభద్రతల పరిరక్షణలో శ్రమిస్తున్న పోలీస్ శాఖ సిబ్బందికి ఈ దసరా పండుగకి ఒక అదనపు సరెండర్ లీవ్ ను చెల్లించనున్నట్లు వెల్లడించారు సీఎం చంద్రబాబు. మరోవైపు పింఛనుదారులకు స్వాంతన చేకూరుస్తూ అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ ను జనవరి 2027 నుంచి అమలు చేయాలని నిర్ణయించారు. దీని ప్రకారం 70 ఏళ్ళు దాటిన పెన్షనర్లకు 10 శాతం, 75 ఏళ్లు నిండిన వారికి 15% మేరకు అదనపు పెన్షన్ ప్రయోజనం వర్తింపజేయనున్నారు. మరోవైపు ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఎంప్లాయిస్ హెల్త్ స్కీమును సభ్యులంగా ప్రక్షాళన చేయాలని ఆదేశించారు.

**ఆరోగ్యకార్డులపై..:** ఉద్యోగుల ఆరోగ్య కార్డుల పై ఆసుపత్రుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు.. వచ్చే నెల నుంచి ఎప్పటికప్పుడు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కు.. ప్రభుత్వ వాటాను నెలవారీగా విడుదల చేసేందుకు కూడా నిర్ణయించారు. ఉద్యోగులు పెన్షనర్ల కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నూతన నిర్ణయాలతో రాష్ట్ర ఖజానాపై ఏటా దాదాపు రూ.2880 కోట్ల మేర అదనపు ఆర్థిక భారం పడనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ తాజా నిర్ణయాలతో ఉద్యోగులతో పాటు పింఛనుదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# 11 రోజుల తర్వాత సజీవంగా మరో ఇద్దరు

న్యూఢిల్లీ: నేపాల్‌ను అతలాకుతలం చేసిన ఆకస్మిక వరదలు, కొండచరియల విరిగిపడటంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. విపత్తు సంభవించి 11 రోజులు గడిచినా, శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసేందుకు భద్రతా బలగాలు, అంతర్జాతీయ రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ క్రమంలో శనివారం ఇద్దరిని సజీవంగా రక్షించడం ఆశలు రేకెత్తించింది. ఒక విదేశీయుడిని అపర్ త్రిశూలీ-1 జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగం నుంచి బయటకు తీసుకురాగా, మరో మహిళను నువాకోట్ జిల్లా బిదూర్‌లో కాపాడారు. మరోవైపు వరదల్లో ఇప్పటివరకూ మృతి చెందిన వారి సంఖ్య 1,344కు చేరింది. భోటేకోశీ వరదల ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న అపర్ త్రిశూలీ-1 ప్రాజెక్టు సొరంగంలో చిక్కుకున్న ఓ విదేశీయుడిని నేపాల్ సైన్యం సజీవంగా బయటకు తీసింది. రెస్క్యూ అనంతరం అతడిని హెలికాప్టర్ వద్దకు తరలించి వైద్య సిబ్బంది ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. అతడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఇదే సమయంలో నువాకోట్ పట్టణంలో.., ధ్వంసమైన ఒక ఇంటి నుంచి చండికా శ్రేష్ట అనే 64ఏళ్ల వృద్ధురాలిని సహాయ సిబ్బంది ప్రాణాలతో బయటకు తీశారు. మెరుగైన వైద్యం కోసం ఆమెను హెలికాప్టర్‌లో కాఠ్‌మాండ్ తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అత్యంత దయనీయ స్థితిలో ఉన్న వృద్ధురాలిని దుప్పటిలో చుట్టి ఇంటి నుంచి బయటకు మోసుకెళ్తున్న దృశ్యాలను నేపాల్ సైన్యం సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది.

# తెలంగాణకు భారీ ప్రాజెక్ట్!

అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న కాంగ్రెస్.. అధికార పార్టీగా ఈ మెగా ప్రాజెక్టును సాధించడం నిజంగా గొప్ప పరిణామం. ఈ ప్రతిష్టాత్మక మెగా ప్రాజెక్టు కోసం ప్రభుత్వం దాదాపు 264 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఏకంగా 1 గిగావాట్ సామర్థ్యం తో కూడిన అల్ట్రా స్కేల్ ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ ను ఇక్కడ నిర్మించనున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యున్నత సాంకేతికతతో కూడిన హైడెన్సిటీ, లిక్విడ్ కూల్డ్ జిపియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ తో ఈ క్యాంపస్ ను డిజైన్ చేస్తున్నారు. భవిష్యత్ అవసరాలకు సరిపడా ఏఐ ఫ్రాంటియర్ మోడల్ ట్రైనింగ్, అధునాతన సూపర్ కంప్యూటింగ్ ప్రాసెసింగ్ కోసం ఈ డేటా సెంటర్ అత్యంత కీలకంగా మారనుంది.

**దశలవారీగా నిర్మాణం..**

ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా దశలవారీగా చేపట్టనున్నారు. హైపర్ వాల్డ్ సంస్థ తన అంతర్జాతీయ భాగస్వామ్యులతో కలిసి 70000 కోట్ల మేర పెట్టుబడులను దశలవారీగా పెట్టనుంది. ఈ భారీ పెట్టుబడి ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమంది ఇంజనీర్లు, డేటా సైంటిస్టులు, సాంకేతిక నిపుణులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దీంతో పాటు డేటా సెంటర్ ఎకో సిస్టంను అవసరమైన నెట్వర్కింగ్, విద్యుత్తు హార్డ్ సంబంధిత అనుబంధ రంగాలకు సైతం భారీ భూతం లభించనుంది. ఇప్పటికే గ్లోబల్ టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉన్న హైదరాబాద్.. టిసిఎస్ హైపర్ వాల్డ్ రాకతో దక్షిణ ఆసియాలోనే అత్యంత శక్తివంతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా క్యాపిటల్ గా అవతరించనుంది.

# రాజకీయాలకు అయ్యన్నపాత్రుడు గుడ్ బై!

పార్టీ అధికారంలో ఉన్నా.. లేకపోయినా.. నిబద్ధతతో, దూకుడుగా పనిచేయడం అయ్యన్నపాత్రుడుకు ఉన్న అలవాటైన విద్య. ఆయన కుమారుడు విజయ్ సైతం తండ్రి మాదిరిగానే చాలా దూకుడుగా ఉంటారు. అందుకే పార్టీ హైకమాండ్ గుర్తించి విజయ్ కు రాజ్యసభ పదవి ఇచ్చింది. అయితే ఇప్పుడు అయ్యన్నపాత్రుడు సైతం రిటైర్మెంట్ ప్రకటించడంతో రెండో కుమారుడికి లైన్ క్లియర్ అయింది.

**టిడిపి ఆవిర్భావం నుంచి..**

టిడిపి ఆవిర్భావం నుంచి పనిచేస్తున్నారు చింతకాయల అయ్యన్నపాత్రుడు. ఎన్టీఆర్ పిలుపుమేరకు టిడిపిలో చేరిన ఆయన 1983 నుంచి 2004 వరకు ఏకధాటిగా నర్సీపట్నంలో గెలుస్తూ వచ్చారు. ఒకసారి మాత్రం ఎంపీగా గెలిచారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చిన ప్రతిసారి మంత్రి అవుతూ వచ్చారు అయ్యన్నపాత్రుడు. 2009లో ఆయనకు తొలిసారిగా ఓటమి ఎదురైంది. 2014లో మళ్లీ గెలిచారు అయ్యన్న. చంద్రబాబు క్యాబినెట్లో చోటు దక్కించుకున్నారు. 2019లో ఓడిపోయిన ఆయన 2024 ఎన్నికల్లో మాత్రం విజయం సాధించారు. మంత్రి పదవి ఆశిస్తే చంద్రబాబు ఆయనకు స్పీకర్ పదవి ఇచ్చారు. పెద్ద కుమారుడికి రాజ్యసభ పదవి ఇచ్చారు. అయితే ఇప్పుడు పొలిటికల్ రిటైర్మెంట్ ప్రకటించడంతో ఆయన రెండో కుమారుడు వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది.

# పాత బస్తీలో మళ్లీ ఎంబిటి!

(మొదటి పేజీ తరువాయి)

**రేవంత్ పై అభినందనలు వెనుక..**

ఇటీవల సీఎం రేవంత్ పై అభిమానాన్ని కురిపిస్తున్నారు. నేను కాంగ్రెస్ పార్టీకి కాదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్దతు ఇస్తున్నాను అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల వెనుక అసలు రాజకీయ వ్యూహం ఉంది. నిజానికి ఆయన మద్దతు ఇస్తోంది రేవంత్ కు కాదు. ఆయన కూర్చున్న సీఎం కుర్చీకి. అధికారంలో ఎవరు ఉంటే వారితో అత్యంత సన్నిహితంగా మెలుగుతూ.. ప్రభుత్వ మద్దతుతో పాతబస్తీ పై తమ రాజకీయ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడమే.. దశాబ్దాలుగా ఎంఐఎం అనుసరిస్తున్న వ్యూహం. గతంలో ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్, ఆ తరువాత బి ఆర్ ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంతో ఓవైసీ సోదరులు సఖ్యత వెనుక ఉన్న వ్యూహం అది.

**అప్పట్లో అలా..**

చంద్రబాబు ప్రోత్సాహంతో పాతబస్తీలో ఎంబిటి పుంజుకుంది. అయితే కాలక్రమంలో ఆ పార్టీ వ్యవస్థాపక నేత అమానుల్లా ఖాన్ మరణించడం, అటు తర్వాత వచ్చిన ప్రభుత్వాల సహకారంతో ఎంబీటీని రాజకీయంగా నిర్వీర్యం చేయడంలో ఎంఐఎం సఫలం అయింది. అయితే ఇప్పుడు అదే ఎంబిటి పాతబస్తీలో పుంజుకుంటూ క్షేత్రస్థాయిలో ప్రజల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం కనుక ఎంబిటీకి సహకరిస్తే ఎంఐఎం కు దెబ్బ పడే అవకాశం ఉంది. ఈ పరిణామాన్ని ముందుగానే పసిగట్టిన అసదుద్దీన్ ఓవైసీ రేవంత్ రెడ్డి తో సన్నిహిత సంబంధాలు గడుపుతున్నారు.

# మంత్రివర్గంలోకి రాములమ్మ!

సురేఖ శాఖలను ఇప్పుడు సీఎం రేవంత్ తన వద్ద ఉంచుకున్నారు. అయితే ఇప్పుడు సురేఖ స్థానంలో రాములమ్మ విజయశాంతికి అవకాశం ఇస్తారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.

**ఆశావహుల ప్రయత్నాలు..**

సురేఖ పై వేటు వేస్తారని తెలిసి చాలామంది ఆశావహులు ఢిల్లీ క్యూ కట్టారు. అందులో రాములమ్మ కూడా ఉన్నారు. కానీ ఆమె మీడియాకు కనిపించకుండా జాగ్రత్త పడ్డారు. తన సైలికి భిన్నంగా సైలెంట్ గా పని కాని చేయాలని భావించారని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. వాస్తవానికి విజయశాంతికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చే సమయంలోనే మంత్రి పదవి ఇస్తామని అధిష్టానం మాట ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే సమయం, సందర్భంగా వేచి చూడాలని ఢిల్లీ పెద్దలు ఇదివరకే సూచనలను ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పుడు సురేఖ తొలగింపు ద్వారా ఆ అవకాశం రావడంతో విజయశాంతి ఢిల్లీలో వాలిపోయినట్లు తెలుస్తోంది. విజయశాంతికి ఇచ్చిన ఆమెను నిలబెట్టుకోవాలని హైకమాండ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**ఆ ఒక్క కారణంతో..**

విజయశాంతి నియమించి సురేఖ పై ప్రయోగించాలి అనేది రేవంత్ అభిప్రాయంగా వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి విజయశాంతి చరిష్మను ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ పెద్దలు కూడా భావిస్తున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం ఉంది. కొండా సురేఖ ఫైర్ బ్రాండ్ ఇమేజ్ సొంతం చేసుకున్నారు. ఆమె తొలగింపు ద్వారా గట్టి సంకేతాలు ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం.. అదే స్థాయిలో పవర్ఫుల్ నేతగా గుర్తింపు పొందిన విజయశాంతి అయితే బాగుంటుంది అనేది ఒక అభిప్రాయంగా తెలుస్తోంది. మరోవైపు విజయశాంతి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

# భాగ్యనగరంలో వన్ వే ప్రయోగం సక్సెస్!



**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** గతంలో క్యాన్సర్ హాస్పిటల్ నుంచి రోడ్ నెంబర్ 45 చేరుకోవడానికి అరగంటకు పైగా సమయం పట్టేది. కానీ ఈ కొత్త విధానం వల్ల ఇప్పుడు కేవలం ఐదు నిమిషాల్లోనే ఆ దూరాన్ని దాటగలుగుతున్నామని వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**గత నెల 18 నుంచి..**

కేబీఆర్ పార్కు వద్ద వెయ్యికోట్ల రూపాయలతో ఏడు ఫ్లై ఓవర్లు ప్రతిపాదించారు. ఏడు అండర్ పాస్ ల నిర్మాణం కూడా చేపట్టాలని నిర్ణయించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్ఫర్మేటివ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులో భాగంగా వీటి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ నిర్మాణ పనుల కోసం ట్రాఫిక్ మళ్లింపులో భాగంగా ఈ వన్ వే నిబంధనను తెచ్చారు. ప్రారంభంలో గందరగోళం నెలకొంది. కానీ ఇప్పుడు ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో వాహనాల రాకపోకలు చాలా సులువుగా సాగుతున్నాయి. గూగుల్ మ్యాప్స్ లో కూడా అత్యధిక సమయం గ్రీన్ / బ్లూ సంకేతాలే కనిపిస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్యలు అన్నదే ఇక్కడ కనిపించడం లేదు.

**నగరమంతా విస్తరించాలన్న విన్నపాలు..**

మరోవైపు ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా చేపట్టిన ఈ వన్ వే ప్రయోగం సక్సెస్ అయ్యింది. దీంతో 1000 కోట్ల రూపాయలతో ప్రాజెక్టుల నిర్మాణం అవసరమా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. కేవలం సింపుల్ ట్రాఫిక్ మేనేజ్మెంట్, వన్ వే విధానంతో సమస్య పరిష్కారమైనప్పుడు, వందలాది చెట్లను నరికి వేస్తూ, వేలకోట్ల ప్రజాధనాన్ని వృధా చేస్తూ ఫ్లైఓవర్లు నిర్మించడం ఎందుకని పర్యావరణవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. ఈ వన్ వే విధానాన్ని శాశ్వతం చేస్తే సరిపోతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అయితే ఒక్క కేబీఆర్ పార్కు వద్ద మాత్రమే కాదు. ఐకియా అండర్ పాస్, సైబర్ టవర్స్, నాలెడ్జ్ సిటీ కారిడార్లలో కూడా ఇదే రకమైన వన్ వే విధానాన్ని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణను అనుసరించాలన్న డిమాండ్ పెరుగుతోంది.

# ఏపీలో ఇక 28 జడ్పీలు!

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో జిల్లా పరిషత్తులు పెరగనున్నాయి. ఇప్పటివరకు 26 జిల్లా పరిషత్తులు కొనసాగుతుండగా.. ఇకనుంచి వాటి సంఖ్య 28 కి పెరగనుంది. కొత్త జిల్లాల ప్రాతిపదికన జిల్లా పరిషత్ లను పునర్వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల పాలనలో ఇది అత్యంత కీలకమైన అడుగుగా భావించవచ్చు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు 28 జిల్లా పరిషత్తుల ప్రాతిపదికనే జరగనున్నాయి. గతం కంటే 15 జిల్లా పరిషత్తులు పెరగనున్నాయి అన్నమాట. అదే జరిగితే రాజకీయ ప్రాతినిథ్యం కూడా గణనీయంగా పెరగనున్నది.

**ఇప్పటివరకు 13 జడ్పీలుగా..**

ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన కొనసాగుతూ వచ్చాయి 13 జిల్లా పరిషత్తులు. ఇకనుంచి వాటి సంఖ్య 28 కి చేరుకోనుంది. స్థానిక పాలనను ప్రజలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా.. ఈ భారీ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను చేపట్టింది కూటమి ప్రభుత్వం. నూతన నిర్ణయంలో భాగంగా ఇటీవల కొత్తగా ఏర్పాటు అయిన మార్కాపురం, పోలవరం జిల్లాలకు సైతం ప్రత్యేక జిల్లా పరిషత్ లను ప్రభుత్వం మంజూరు చేసింది. దీనివల్ల వెనుకబడిన, ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామీణ అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. నిధుల వినియోగం పారదర్శకంగా సాగేందుకు మార్గం సుగమం కానుంది. జిల్లా పరిపాలన యూనిట్తో జడ్పీ పరిధి కూడా సరి సమానంగా మారనుంది. గ్రామీణ ప్రాంతాల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు మరింత సులభతరం కానుంది.

**అన్ని రకాల సర్దుబాట్లు..**

28 నూతన జిల్లా పరిషత్తుల సమర్థవంతమైన నిర్వహణ కోసం కూటమి ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా అదనంగా 15 జడ్పీ సీఈవో, 15 డిప్యూటీ సీఈవో పోస్టుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పాలనాపరమైన ఆమోదం తెలిపింది. నూతన కార్యాలయాల ఏర్పాటు, సిబ్బంది సర్దుబాటు, పాలనా వికేంద్రీకరణకు అవసరమైన ప్రక్రియను వేగవంతం చేయాలని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించింది. కాకా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్తుల పాలకవర్గాల పదవీకాలం ఈనెల 24 తో ముగియనుంది. పాతపాలక వర్గాల గడువు ముగిసిన మరుసటి క్షణం నుంచే ఈ ఎనిమిది నూతన జిల్లా పరిషత్తుల వ్యవస్థ అధికారికంగా అమల్లోకి రానుంది.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామం

## ఉక్రెయిన్‌పై 3రోజుల పాటు దాడులను నిలిపివేసిన పుతిన్

న్యూఢిల్లీ,సెప్టెంబర్5(ఆర్ఎన్ఎ): రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. శాంతి చర్చలకు అమెరికా ప్రతినిధులు మాస్కో చేరుకున్న వేళ రష్యా-ఉక్రెయిన్ తాత్కాలికంగా దాడులను నిలిపివేశాయి. జెలెన్‌స్కీ, పుతిన్ ప్రకటించిన 3 రోజుల విరామం శాశ్వత శాంతి ఒప్పందానికి బాటలు వేస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. రష్యా అధ్యక్ష భవనం ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ప్రకారం, శనివారం అర్ధరాత్రి నుంచి కీవ్‌పై మూడు రోజుల పాటు ఎలాంటి దాడులు జరపకూడదని పుతిన్ ఆదేశించారు. అమెరికా ప్రతినిధుల ఉక్రెయిన్ పర్యటన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విట్‌కాఫ్, కుష్నర్ శనివారం మాస్కో చేరుకున్నారు. రష్యా ప్రత్యేక ప్రతినిధి కిరిల్ దిమిత్రియేవ్ విమానాశ్రయంలో వారికి స్వాగతం పలికారు. 'వెల్‌కమ్ టు మాస్కో పీస్‌మేకర్స్' అంటూ వారి రాకకు సంబంధించిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. అమెరికా ప్రతినిధులు ఆదివారం కీవ్‌కు వెళ్లే అవకాశం ఉంది. గతంలో వీరు మాస్కోను సందర్శించినప్పటికీ, కీవ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. అమెరికా ప్రతినిధుల పర్యటన సమయంలో ఉక్రెయిన్ కూడా వైమానిక దాడులను నిలిపివేస్తుందని అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఇప్పటికే ప్రకటించారు.

# ఇక మంత్రివర్గ ప్రక్షాళన!

తన క్యాబినెట్ లో ఉన్న మంత్రిపై చర్యలు తీసుకునేందుకు రేవంత్ హై కమాండ్ పర్మిషన్ తీసుకున్నారు. అయితే ఆ ఎపిసోడ్ కె పరిమితం కాలేదట రేవంత్ ఢిల్లీ పర్యటన. మంత్రివర్గ ప్రక్షాళనకు సైతం ఆయన అనుమతులు తీసుకున్నట్లు తెలుస్తోంది.

**నాలుగు పోస్టులు ఖాళీ..**

ప్రస్తుతం తెలంగాణ క్యాబినెట్లో 15 మంది మంత్రులు ఉన్నారు. గరిష్టంగా 18 మంది వరకు అవకాశం ఉంది. అయితే ఇప్పుడు కొండా సురేఖతో మంత్రుల సంఖ్య 14 కు చేరుకుంది. అంటే ఖాళీగా ఉన్న నాలుగు మంత్రి పదవులతో పాటు.. పనితీరులో వెనుకబడిన మంత్రులను తొలగించి కొత్త వారి ఎంపికకు రేవంత్ కు హై కమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో రేవంత్ సైతం తన సన్నాహాలు మొదలుపెట్టినట్లు సమాచారం. ఇప్పటికే



తనకు సంపూర్ణంగా హై కమాండ్ అండగా నిలవడంతో అసంతృప్త సీనియర్ల నోరు మెదపడం లేదు. ఇదే ఊపుతో మంత్రివర్గాన్ని ప్రక్షాళన చేయాలని రేవంత్ చూస్తున్నారు.

**తనదైన సొంత టీం ను..**

తెలంగాణ రాజకీయాల్లో రేవంత్ తనదైన ముద్ర చాటుకోవాలని భావిస్తున్నారు. మంత్రివర్గ ప్రక్షాళనతో పార్టీలో ధిక్కారస్వరాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని చూస్తున్నారు. పూర్తిస్థాయిలో తన టీం ను రంగంలోకి దించేందుకు గట్టి ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. వచ్చే సార్వత్రిక ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో తనదైన ముద్ర చాటి.. కాంగ్రెస్ పార్టీలో తనకు తిరుగులేదని నిరూపించేందుకు భారీ వ్యూహం పన్నుతున్నట్లు తెలుస్తోంది. పూర్తిస్థాయి కొత్త టీం ను రంగంలోకి ఇస్తారని తెలుస్తోంది. ఇప్పుడున్న మంత్రులు సగానికి పైగా ఉద్వాసన తప్పదన్న ప్రచారం నడుస్తోంది. ఒకటి రెండు రోజుల్లో దీనిపై కీలక నిర్ణయం వెలువడే అవకాశాలు ఉన్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో..




## శివరాంపల్లిలో గురువులకు ఘన సన్మానం

### 80 మంది ఉపాధ్యాయులకు సత్కారం

### విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి– పడమటి శ్రీధర్‌రెడ్డి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శివరాంపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్‌రెడ్డి 80 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పడమటి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఉపాధ్యాయులు బోధించే విషయాలను విద్యార్థులు శ్రద్ధగా విని, విజ్ఞానాన్ని పెంపొందించుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సమాజ అభివృద్ధికి విద్య, గురువుల మార్గదర్శకత్వం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భూక్యా శ్రీనునాయక్‌తో పాటు ఉపాధ్యాయులు సుదర్శన్, జనార్ధనచారి, నర్సింహచారి, రూపాదేవి, ప్రమీదా, పద్మ, మహేశ్వరి, యామిని, సురేష్, ఎట్టప్ప, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్పిఎ వద్ద భారీ రౌండ్‌అబౌట్లతో ట్రాఫిక్ కష్టాలు

### రోజూ కిలోమీటర్ల మేర వాహనాల బారులు..

### 10 వేల మందికి పైగా ప్రయాణికుల ఇబ్బందులు

### హెచ్ఎండిఎ కమిషనర్‌కు ఆల్ కాలనీస్ ఫెడరేషన్ వినతి



గండిపేట(క్రైమ్ మిర్రర్): అప్పా జంక్షన్--మంచిరేవుల--నార్సింగి ప్రధాన రహదారిపై తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ (టిఎస్పిఎ) సమీపంలో ఏర్పాటు చేసిన రెండు భారీ రౌండ్‌అబౌట్లు నిత్య ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్నాయని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బండ్లగూడ జాగీర్, కిస్మత్‌పూర్, హైదర్‌షాకోట్ వార్డుల ప్రతినిధులు ఆరోపించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ హెచ్ఎండిఎ మెట్రోపాలిటన్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. అప్పా జంక్షన్, పీరంచెరువు, హిమాయత్‌సాగర్ వైపు నుంచి వచ్చే వాహనాలు కలిసే ప్రాంతంలో ఒక రౌండ్‌అబౌట్ ఉండగా, టిఎస్పిఎ దాటిన తర్వాత కేవలం 400--500 మీటర్ల దూరంలో మంచిరేవుల--నార్సింగి రోడ్డుపై మరో భారీ రౌండ్‌అబౌట్ ఏర్పాటు చేశారు. ఈ రెండు ప్రాంతాలు హెచ్ఎండిఎ ఓఆర్ఆర్ గ్రోత్ కారిడార్, సైబరాబాద్ ట్రాఫిక్ పరిధిలో కీలకమైన రహదారులుగా ఉన్నాయని ఫెడరేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. శాటిలైట్ ఆధారిత ఏరియా కాలిక్యులేటర్ ద్వారా పరిశీలించగా ఒక్కో రౌండ్‌అబౌట్ మధ్యలోని సెంట్రల్ ఐలాండ్ సుమారు 2,200 చదరపు గజాలు (1,840 చదరపు మీటర్లకు పైగా) విస్తీర్ణంలో ఉన్నట్లు గుర్తించారు. దీని వ్యాసం 150 అడుగులకు పైగా ఉంటుందని తెలిపారు. ఇంత పెద్ద సెంట్రల్ ఐలాండ్ కారణంగా రహదారిపై వాహనాల కదలికకు అవసరమైన స్థలం తగ్గిపోతుండటంతో ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా మారుతోందని ఫెడరేషన్ పేర్కొంది. ముఖ్యంగా ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 3:30 నుంచి 7 గంటల వరకు సుమారు 1 నుంచి 1.5 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయని తెలిపింది. రద్దీ సమయాల్లో కేవలం 200 మీటర్ల దూరం దాటేందుకు కూడా 15 నుంచి 25 నిమిషాల వరకు సమయం పడుతోందని ఫెడరేషన్ ప్రతినిధులు తెలిపారు. ట్రాఫిక్‌ను తప్పించుకునేందుకు కొంతమంది వాహనదారులు రాంగ్ రూట్లను ఆశ్రయించడం వల్ల ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పా జంక్షన్ నుంచి మంచిరేవుల, నార్సింగి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వైపు ప్రతిరోజూ ప్రయాణించే వేలాది మంది వాహనదారులు ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులు రహదారి నిర్మాణాన్ని పునఃసమీక్షించాలని ఫెడరేషన్ కోరింది. ప్రస్తుత భారీ సెంట్రల్ ఐలాండ్లను సుమారు 300--400 చదరపు గజాలకు తగ్గించి, దాదాపు 60 అడుగుల వ్యాసంతో సవరించాలని విజ్ఞప్తి చేసింది. అలాగే హెచ్ఎండిఎ ఇంజినీరింగ్ అధికారులు, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని, రహదారిపై స్పష్టమైన మార్కింగ్స్, రిఫ్లెక్టర్లు, సైనేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. రెండు రౌండ్‌అబౌట్ల మధ్య దూరం 500 మీటర్లలోపే ఉన్నందున, వాటిలో ఒకదాన్ని తొలగించి సాధారణ జంక్షన్‌గా మార్చే అవకాశాన్ని కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. చిన్నపాటి ఇంజినీరింగ్ మార్పులతోనే ఈ మార్గంలో ప్రతిరోజూ ప్రయాణించే 10 వేల మందికి పైగా ప్రయాణికులకు గణనీయమైన ఉపశమనం లభించే అవకాశం ఉందని ఫెడరేషన్ పేర్కొంది. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు నదీమ్, నరేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ ఎంపీపీఎస్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు






గండిపేట(క్రైమ్ మిర్రర్): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మణికొండ ఎంపీపీఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను మణికొండ కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకుడు బుధోలు శ్రీరాములు ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను నేర్పిస్తూ వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థుల జీవితంలో తొలి అడుగు నుంచే సరైన మార్గనిర్దేశం చేస్తూ, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ, వారు చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్రుల కుమార్, నాయకులు శ్రవణ్ కుమార్, సంతోష్, సురేష్ గౌడ్, శివగంగ తదితరులు పాల్గొన్నారు.




## నార్సింగి ప్రభుత్వ పాఠశాలలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

గండిపేట(క్రైమ్ మిర్రర్): నార్సింగి ప్రభుత్వ పాఠశాలలో నార్సింగి ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం, రహదారులపై అప్రమత్తంగా వ్యవహరించడం, హెల్మెట్ వినియోగం, రోడ్డు భద్రతా చర్యలు తదితర అంశాలను వివరించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పోలీసులు సూచించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, పరిచయస్తులకు సైతం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని పోలీసులు సూచించారు. రహదారులపై బాధ్యతాయుతంగా వ్యవహరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు రాజేష్ గౌడ్, గంగ నర్సయ్య, పోలీస్ కానిస్టేబుళ్లు ఇబ్రహీం, మహేష్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.



## అల్కాపూర్ టౌన్‌షిప్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని జయశంకర్ పార్క్‌లో గౌరాంగ ధామ్ (ఇస్కాన్ సికింద్రాబాద్) ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరినామ సంకీర్తన, లడ్డు కృష్ణ--రాధాకృష్ణ అభిషేకం, శ్రీకృష్ణుని మహిమపై ఆధ్యాత్మిక ప్రసంగం, చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్ మరియు నృత్య ప్రదర్శనలు, హారతి, పుష్పసేవ, జూలన్ సేవ, ఉట్టి కొట్టే కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులందరికీ మహాప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, నేక్నాంపూర్ డివిజన్ అధ్యక్షుడు జితేందర్ మెరుగు, మాజీ కార్పొరేటర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, సీనియర్ నాయకులు కిరణ్ కుమార్, తాజ్ భాయ్ హాజరై శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు ఐక్యతను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను వారు అభినందించారు. అల్కాపూర్ టౌన్‌షిప్‌కు చెందిన పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పుప్పాలగూడ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పుప్పాలగూడ ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పుతూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, నెక్నాంపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్, మాజీ కౌన్సిలర్లు పురుషోత్తం, లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు కిరణ్‌కుమార్, అహ్మద్ షా ఖాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.








పాలక పార్టీలకు రాజకీయాలు తప్ప ప్రజల సమస్యలు పట్టడం లేదు. ఓట్లకోసం పథకాలను తీసుకుని వెళ్లడం, మధ్యతరగతి ప్రజలపై భారం మోపం తప్ప కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారడం లేదు. రాజకీయ పార్టీలు కూడా ఉచిత హామీలపై పాలక పార్టీలను నిలదీయడం తప్ప, ధరలఅపై ధర్నాలు చేసిన సందర్భాలు కనిపించడం లేదు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెవలడమెలా అన్న ప్రణాళికలు సిద్దం చేసుకుంటు న్నారు. ఇందుకు అధికారంలో ఉన్న ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కేంద్రంలోని బిజెపి నేతృత్వం లోని ఎన్‌డిఎ తీరు కూడా అదే విధంగా ఉంది. తాము చేసిందే పాలన అన్న విధంగా ప్రచారం చేసుకుంటు న్నాయి. నిత్యావసర ధరలు మొదలు, సిమెంట్, విమానయాన ధరుల అందనంత ఎత్తుకు పోతున్నాయి. దీంతో పేద మధ్యతరగతి ప్రజలు నకరయాతన పడుతున్నారు. ఒకటని లేకుండా క్రమంగా ధరలు పెంచే స్తున్నారు. చక్కెర, బెల్లం, పూలు, పండ్లు.. ఇలా ప్రతి వస్తువు ధర అమాంతం పెరిగిపోతోంది. ఎల్‌నినో బూచి చూపి ఫైన్ రైస్ రకం బియ్యం అమాంతంగా పెంచేశారు. కిలో 80 రూపాయాలకు బియ్యం ధరలు ఎగబాకాయి. బహిరంగ మార్కెట్లో సన్నరకాల ధాన్యం లభ్యత తగ్గడం..కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరగడం, సరఫరా వ్యవస్థలో ఒత్తిడి.. ధరల పెరుగుదలకు కారణాలని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మరోవైపు పౌరసరఫరాల సంస్థ అవసరాలకు మించి సేకరించిన ధాన్యం సుమారు 20 లక్షల టన్నుల వరకు ఉండగా..అందులో అధిక మొత్తంలో సన్నాలే ఉన్నాయి. ఈ వడ్లను వేలంలో అమ్మే పక్రియకు స్పందన రాకపోవడంతో సరకంతా మిల్లర్లు, గోదాముల దగ్గరే ఉండటం కూడా మరో కారణమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. చింతపండు రెండువందలకు పైనే పెరిగింది, చక్కర ధరలు కూడా మెల్లగా పెంచుతూ.. అనూహ్యంగా పెరిగాయి. అందరూ ఫ్రీ డయాబిటిక్ కనుక వీటి ధరలు పెరిగినా ఫర్వాలేదని బీహార్‌కు చెందిన ఓ మంత్రి ఎకసక్కెంగా మాట్లాడారు. నిజానికి పాలకులు చేస్తున్న దుబారా ఖర్చులకు మాత్రం కళ్లెం పడడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేంటి వంటకు,పూజలకు ,పెళ్ళిల్ల వరకు అవసరమయ్యే అన్ని వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయి. ఉల్లిగడ్డ నెలరోజుల్లోనే దాదాపు రెట్టింపైంది. జులై నాలుగో వారంలో కిలో రూ.22-26 ఉంటే.. ఇప్పుడు రూ.45-52కి చేరింది. జూన్ మొదటి వారంతో పోలిస్తే వెల్లుల్లి కిలో ధర రూ.120-130 నుంచి రూ.250 అంటే దాదాపు వంద శాతం వరకు పెరిగింది. ఎండుమిర్చి రూ.240 నుంచి రూ.300కి చేరింది. వంటనూనెల ధరలు కూడా భగ్గుమంటున్నాయి. లీటర్ నూనె ప్యాకెట్ 175కు చేరింది. బెల్లం కేజీకి రూ.55 నుంచి రూ.70-75కి పెరిగింది. పండగలు, శుభాకార్యాల్లో పిండివంటలు తప్పనిసరైన నేపథ్యంలో ఇది మరో భారమైంది. ఇక పెళ్లిళ్లు.. బోనాలు, శ్రావణమాస పూజల నేపథ్యంలో పూలకు గిరాకీ ఏర్పడగా..వ్యాపారులు దాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. బోనాలు ఒక్కో ప్రాంతంలో ఒక్కోసారి జరుగుతుండటంతో ఆ సమయాల్లో ప్రాంతాల వారీగా పెంచేస్తు న్నారు. బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కనీసం పుస్తెలు చేయించే పరిస్తితి కూడా లేకుండా పోతోంది. బంగారనం ధరల మాఫియా ప్రపంచాన్ని శాసిస్తోంది. బంగారం షాపుల వారు కల్తీల, తరుగు, జిఎస్టీ పేరుతో దోచేస్తున్నారు. పెళ్లి బడ్జెట్‌లో బంగారం పెద్ద భాగం. పెరిగిన ధరలతో మంగళసూత్రం సహా ఆభరణాల కొనుగోలు ఖర్చు తలచుకుంటేనే భయమేస్తోందని పెళ్లిళ్లు చేసే కుటుంబాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నాయి. ఇక నిత్యం వాడుకునే ఉల్లిగడ్డ ధరలు కూడా అనూహ్యంగా పెరిగాయి. కిలో 45కు తక్కువగా అమ్మడం లేదు. ఇదే కోవలో ఎండుమిర్చి, వెల్లుల్లి ధరలు కూడా భయపెడుతున్నాయి. ఇలా చెప్పకుంటూ పోతే ధరల జాబితా చాంతాండంత తయార వుతోంది. ఇక ఇల్లు కట్టుకునాలనుకునే వారికి

## ధరాఘాతంపై సమీక్షించని పాలకులు

సిమెంటు,స్టీలు, ఇటుక, ఇసుక ధరలు చిర్రెత్తిస్తున్నాయి. ఇకపోతే మందుల ధరలు, ఆస్పత్రుల ఖర్చులు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే నిత్యావసర ధరల పెరుగుదల కారణంగా సామాన్యుడి నెలవారీ ఇంటి ఖర్చు అమాంతంగా పెరగడంతో తలపట్టుకునే పరిస్థితి వచ్చింది. అయితే ఉత్పత్తి తగ్గడం, సరఫరా ప్రభావం వంటికారణాలతో వ్యాపారులు రోజుకో లెక్క చెబుతున్నారు. ఇలా ధరలు పెరుగుతున్నా కేంద్ర రాష్ట్రాలు సమీక్షించడం లేదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవడం లేదు. వ్యాపారులను నిలదీయడం లేదు. జనాభాకు తగ్గట్లుగా పంటుల పండుతున్నాయా లేదా అన్నది చూడడం లేదు. దేశంలో ఏయే పంటలు ఎంత పండుతున్నాయి..ఎంతెంత నిల్వలు ఉంటున్నాయో లెక్కలు వేయడం లేదు. ఏ సరుకు ఎక్కడి నుంచి ఎక్కడికి పోతేందో గమనించడం లేదు. బ్లాక్ మార్కెటీర్లను అదుపు చేయడం లేదు. ఇక విమాన ప్రయాణాన్ని సామాన్యులకు చేరువ చేస్తామిన గొప్పులు చెబుతున్న మోడీ సర్కార్ విమాన ధరలను గమనించడం లేదు. విమాన సంస్థలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇలాంటి వారంతా పాలకులుగా ప్రజలకు ఏం సందేశం ఇస్తారో చెప్పాలి. నిరసనలు చేసేవారు ధరల పెరుగుదలపై నిలదీయాలే తప్ప రాజకీయ ప్రయోజానాల కోసం కాదు. విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తన బాధ్యతను పూర్తిగా విస్మరించింది. పార్లమెంట్ సమావేశాలను కేవలం ఆందోళనతో భ్రష్టు పట్టించింది. ఇది కూడా ప్రజలపై భారం మోపే చర్య తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా ప్రజలు గమనించాలి. ప్రజాప్రతినిదులు వచ్చినప్పుడు ప్రలే నిలదీయాలి. అప్పుడైనా చలనం వస్తుందేమో చూడాలి.

**ఒక దేశం యుద్ధరంగంలో విజయం సాధించవచ్చు. ఆర్థికంగా రికార్డులు తిరగరాస్తూ ప్రపంచ పటంలో నిలవవచ్చు. సాంకేతిక పరిజ్ఞానంతో అంతరిక్ష శిఖరాలను ముద్దాడవచ్చు. కానీ, ఆ మిరుమిట్లు గొలిపే విజయాల వెనుక నిలువెల్లా మానవత్వం నలిగిపోతూ ఉంటే, సమాజంలోని అట్టడుగు జీవులు ఆకలితో ఆవేదన చెందుతుంటే ఆ ప్రగతికి అర్థం ఉందా? ఇరవై ఒకటో శతాబ్దపు భారతీయ సమాజం ముందున్న అత్యంత కీలకమైన ప్రశ్న ఇది.**

చేసి బాధ్యత తీరిపోయిందని భ్రమపడుతున్నాం. నడిరోడ్డుపై ఒకరికి ప్రమాదం జరిగితే కాపాడటానికి చేతులు రావడం లేదు కానీ, స్మార్ట్‌ఫోన్‌లో వీడియో తీయడానికి వేళ్ళు వేగంగా కదులుతున్నాయి. మన తెలుగు సమాజం ఎప్పుడూ త్యాగానికి, పరోపకారానికి పీఠం వేసింది. పోతన, వేమనల బోధలు మనకు మానవత్వమే పరమార్థమని చాటాయి. కానీ ఆ బోధలను ఆచరిస్తున్న వారెందరు?దేశాన్ని ప్రేమించడం గర్వకారణమే, కానీ సంకుచిత భావాలతో మానవత్వాన్ని పణంగా పెట్టడం ప్రమాదకరం. సరిహద్దుల చుట్టూ ముళ్లకంచెలు గీయడం రాజకీయ అవసరాలు కావచ్చు, కానీ మనుషుల మనసుల మధ్య విద్వేషపు గోడలు కట్టుకోవడం నాగరికతకే విరుద్ధం. మహాత్మా గాంధీ కలలుగన్న సర్వోదయం అంటే అందరి అభ్యుదయం. అంతర్జాతీయ వేదికలపై భారతదేశం విశ్వగురువుగా ఎదగాలంటే సైనిక బలంతో పాటు నైతిక బలం అత్యంత ముఖ్యం. కళింగ యుద్ధంలో అఖండ విజయం సాధించిన అశోక చక్రవర్తి, అక్కడి రక్తాపాతాన్ని చూసి

వంటి చిన్న అడుగులే మానవత్వాన్ని నిలబెడతాయి. ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు తేగలవు కానీ, మనుషుల మధ్య ప్రేమానురాగాలను కొని తేలేవు. నవతరం కేవలం సాంకేతిక నైపుణ్యాలకే పరిమితం కాకుండా హృదయంలో సహానుభూతిని పెంచుకోవాలి. ఈ ప్రక్రియలో మీడియా పాత్ర కూడా అత్యంత కీలకం. కేవలం సంచలనాత్మక వార్తలకే ప్రాధాన్యమివ్వకుండా, సమాజంలో నిస్వార్థంగా సేవ చేస్తున్న సాధారణ వ్యక్తుల కథలను వెలుగులోకి తేవాలి. అది వేల మందిలో స్ఫూర్తి నింపుతుంది. మానవత్వం ముక్కలై మనుషులు క్రూరంగా మారితే దేశం సాధించే ఏ విజయమైనా ఓటమితో సమానమే. జిడిపితో పాటు మానవ సహానుభూతి సూచీ కూడా ఎదగాలి. అభివృద్ధి పేరుతో ఒక్క మనిషి కంటి నుండి కూడా కన్నీరు కార్చకూడదు, అదే నిజమైన ప్రజాస్వామ్య ధర్మం. మన సంస్కృతి అందించిన మానవత్వమనే దీపాన్ని ప్రతి ఒక్కరూ గుండెల్లో వెలిగిస్తే, ఈ దేశమే ఒక అఖండ వెలుగుల దివ్వెగా మారుతుంది.

# కంచెలు లేని మనసులు... కరిగిపోతున్న విలువలు!



మనం అగ్రరాజ్యం వైపు అడుగులు వేస్తున్నామని సంబరపడుతున్నాం కానీ, పొరుగున కన్నీరుమున్నీరవుతున్న తోటి మనిషిని చూసి స్పందించే ఆర్ద్రత మనలో హరించుకుపోతోంది. ఇది సామాజిక వినాశనానికి స్పష్టమైన హెచ్చరిక. చరిత్ర తిరగేస్తే రోమన్ సామ్రాజ్యం నుండి మొఘల్ సల్తనత్ వరకు ఎన్నో శక్తులు అఖండ విజయాలు సాధించి కూడా కాలగర్భంలో కలిసిపోయాయి. బాహుబలాన్ని, అధికార కాంక్షను నమ్ముకున్నాయే తప్ప ప్రజా హృదయాలను కాదని చరిత్ర నిరూపించింది. భారతదేశం అత్యంత పురాతన నాగరికతకు నిలయం. వసుధైవ కుటుంబకం అనే మహోన్నత భావన మన రక్తంలోనే ఉంది. కానీ నేటి కార్పొరేట్ యుగంలో ఆ విలువలు పుస్తకాలకే పరిమితమవుతున్నాయి. విజయం అంటే కేవలం జిడిపి వృద్ధి రేటు, బహుళ అంతస్తుల మేడలు, అణ్వాయుధ సామర్థ్యం మాత్రమే కావు. ఫుట్‌పాత్‌లపై వీధి బాలల ఆకలి కేకలు, అప్పులపాలై అన్నదాతలు చేసుకుంటున్న ఆత్మహత్యలు, మహిళలకు దక్కని రక్షణ ఇవన్నీ సమాజంలోని భయంకరమైన నగ్న సత్యాలు. ఈ విరుద్ధ దృశ్యాలు కళ్లముందు కదులుతున్నప్పుడు మన ప్రగతి వెలవెలబోతోంది. మానవత్వం అంటే కేవలం పండుగకో పబ్బానికో దానం చేయడం కాదు. అది ఒక నిరంతర జీవన విధానం. పక్కవాడి కన్నీటిని చూసి చలించే గుణం, అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం మానవత్వానికి మూలస్తంభాలు. అయితే నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియాలో లైక్ నొక్కి లేదా కన్నీటి ఎమోజీ షేర్

చలించి శాంతి మార్గాన్ని ఎంచుకున్నప్పుడే మహోన్నతుడయ్యాడు. కరుణ ద్వారానే ఆయన ప్రపంచాన్ని గెలిచాడు. క్షీణిస్తున్న మానవత్వాన్ని తిరిగి బతికించాల్సింది చట్టాలు కావు, ప్రతి ఇంట్లో జరిగే పెంపకం. పిల్లలకు ర్యాంకులు, ఉద్యోగాల వేట మాత్రమే నేర్పకుండా, సమాజంలో తోటి మనిషికి తోడుగా నిలవడం నేర్పించాలి. నిస్సహాయ వృద్ధుడికి సహాయం చేయడం, అన్యాయాన్ని భయపడకుండా ఎండగట్టడం



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# బీఎల్ఆర్‌పై వ్యాఖ్యలు సరికాదు

### గాదరి కిషోర్ దిష్టిబొమ్మ దహనం

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, సెప్టెంబరు 5:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి తదితరులు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్)పై వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. మిర్యాలగూడ మండలం తుంగపాడులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాదరి కిషోర్ దిష్టిబొమ్మను దహనం చేసి, బీఎల్ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, అయితే సత్యదూరమైన వ్యాఖ్యలు చేస్తూ నాయకులు తమ స్థాయిని తామే దిగజార్చుకుంటున్నారని విమర్శించారు. ఎడమ కాలువకు వస్తున్న నీటి ప్రవాహంపై రైతు మహాధర్నాలో వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడారని ఆరోపించారు. కాలువలో ఎన్ని క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుందో కనీస అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగునీటికి సైతం ఇబ్బందులు ఎదురవుతున్న సమయంలో రైతుల ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే బీఎల్ఆర్ స్వయంగా రైతులను వెంటబెట్టుకుని పెద్దదేవులపల్లి రిజర్వాయర్ హెడ్ రెగ్యులేటర్, వజిరాబాద్ మేజర్, కిష్టాపురం మేజర్, కాల్వపల్లి మేజర్, తక్కెళ్లపాడు లిఫ్టుల వద్ద గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయించారని తెలిపారు. నీటిని ప్రతి బొట్టునూ రైతులు పొదుపుగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారని పేర్కొన్నారు. అదే రోజు నీటి ప్రవాహాన్ని 6 వేల క్యూసెక్కులకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. రైతు సమస్యలపై అవగాహన లేకుండా సభకు వచ్చిన రైతులు, పార్టీ శ్రేణులను తప్పుదోవ పట్టించేలా తప్పుడు వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ బీఎల్ఆర్ సొంత ఖర్చులతో పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అండగా నిలిచారని



పేర్కొన్నారు.

**బీఎల్ఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయొద్దు**

బీఎల్ఆర్‌పై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు గాదరి కిషోర్‌ను హెచ్చరించారు. వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తుంగపాడు ఉమ్మడి గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్ బెడుదూరు వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ నరసింహ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్య యాదవ్, సీనియర్ నాయకులు సూది రెడ్డి శేఖర్‌రెడ్డి, మచ్చ వెంకన్న, లావుడి బలరాంనాయక్, సజ్జల అనంతరెడ్డి, శాగం కరుణాకర్‌రెడ్డి, చెన్నారెడ్డి, కాసాని శ్రీనివాస్, వంచ రవీందర్‌రెడ్డి, రెమడాల శ్రీనివాస్, నందిపాటి ఆశీర్వాదం, సజ్జల శ్రీనివాస్‌రెడ్డి, కొత్త రవి, ఉగ్గిడి సందీప్, బీఎల్ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

# 22ఎ భూబాధితుల సమస్యలపై బీజేపీ మహాధీక్ష

### ఇందిరాపార్క్ వద్ద బీజేపీ మహాధీక్షకు రాజేంద్రనగర్ నుంచి భారీగా తరలివెళ్లిన భూబాధితులు, పార్టీ శ్రేణులు

గండిపేట(క్రైమ్ మిర్రర్): భూ బాధితుల సమస్యల పరిష్కారం, సెక్షన్ 22ఎ నిషేధిత జాబితాలో ఉన్న అర్హత కలిగిన భూములను తొలగించాలనే డిమాండ్‌తో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధీక్షకు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు, భూబాధితులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ బీజేపీ కార్యాలయం నుంచి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ జనసమీకరణతో నాయకులు, కార్యకర్తలు, భూ బాధితులు ఇందిరాపార్క్‌కు చేరుకున్నారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తదితర ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో మహాధీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం, శంషాబాద్ మండలం పరిధిలోని బహదూర్‌గూడ భూబాధితుల సమస్యలను ప్రస్తావించారు. మధ్యతరగతి కుటుంబాలు, పేదలు, రైతులకు చెందిన ప్రైవేట్ భూములను సెక్షన్ 22ఎ పరిధిలోకి చేర్చడం వల్ల వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న హైడ్రా, 22ఎ తదితర చర్యల కారణంగా ప్రజల్లో భూముల విషయంలో ఆందోళన నెలకొంటోందని ఆయన ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి వ్యవస్థ ద్వారా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తరహాలో వ్యవహరిస్తోందని విమర్శించారు. సెక్షన్ 22ఎ పరిధిలో ఉన్న భూములన్నింటినీ సమగ్రంగా సమీక్షించి, చట్టబద్ధమైన హక్కులు ఉన్న అర్హత కలిగిన ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహాధీక్షలో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులతో పాటు వివిధ డివిజన్ల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భూబాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతును ముంచిన కాంగ్రెస్..
# రగిలిన గుమ్మడిదల!

రైతన్న కంట కన్నీరు రేవంత్ పాలనకు నిదర్శనం

రెవెన్యూ మంత్రి పొంగులేటిని తక్షణమే బర్తరఫ్ చేయాలి

గుమ్మడిదలలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో 'రైతన్న పోరుబాట'

రైతుల భూములపై '22ఏ' నిషేధం ఎత్తివేయాలి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పాల్గొన్న ఎర్రోళ్ల శ్రీనివాస్, వెన్నవరం ఆదర్శ్ రెడ్డి





పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 05: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విధ్వంసం చేసి, రైతన్నల పరిస్థితిని అగమ్యగోచరంగా మార్చిందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతన్న పోరుబాట' నిరసన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ?రైతును రాజు చేస్తామని ప్రగల్భాలు పలికి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలకు చరమగీతం పాడి రైతులను నిలువునా మోసం చేసిందని విమర్శించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ నీరు, సాగుకు భరోసా కల్పిస్తే.. నేడు కాంగ్రెస్ పాలనలో రైతులకు కనీస మద్దతు ధర కూడా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.?జిన్నారం, గుమ్మడిదల పరిసర ప్రాంతాల్లో రైతుల భూములను అన్యాయంగా '22ఏ' నిషేధిత జాబితాలో చేర్చి మానసిక, ఆర్థిక క్షోభకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. వివాదాల పేరిట రైతులను వేధించడం తగదని, ప్రభుత్వం తక్షణమే దీనిపై స్పష్టతనిచ్చి నిషేధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై బాధ్యత వహించి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని, లేదంటే సీఎం ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని నిలదీశారు. అన్నదాతలకు న్యాయం జరిగే వరకూ బిఆర్ఎస్ పోరాటం ఆగదని, రైతులెవరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## నాదర్‌గుల్ డివిజన్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మర్రి శేషాంక్ రెడ్డి ఆధ్వర్యంలో, నాదర్‌గుల్ డివిజన్ పరిధిలోని బాలాపూర్ మండలంలో గల పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్, బాలాపూర్ మండల వైస్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు మేకం రాహుల్ మరియు ఉపాధ్యాయులు, కార్యకర్తలు పాల్గొని గురువులను శాలువాలతో, పూలమాలలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసే ఉపాధ్యాయులు దేశానికి నిజమైన నిర్మాతలని ఈ సందర్భంగా నాయకులు అన్నారు.

## సీఎంను కలిసిన దైద రవీందర్



**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** వెయ్యి రోజు ప్రజాపాలన ప్రగతి సభకు , నకిరేకల్ నియోజకవర్గం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుమల రేవంత్ రెడ్డి , మరియు టి పి సి సి అధ్యక్షుడు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలతో కలిసి పూల బొకే ,శాలువాతో సన్మానించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు .



## కమలానగర్ లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిఆర్ఎస్ నిరసన

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు, 60వ డివిజన్ కోఆర్డినేటర్ మాదారి రమేష్ ఆధ్వర్యంలో తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తామని ప్రకటించి, 1000 రోజులు గడిచినా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని నిరసిస్తూ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 60వ డివిజన్ కమలానగర్ కాలనీలోని మహనీయుల విగ్రహాల వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ?కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ 6 గ్యారంటీల 'బాకీ కార్డుల' పంపిణీ మరియు 420 హామీల ఫ్లెక్సీల ప్రదర్శనను నాయకులు చేపట్టారు. ఈ ?కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 17న గోల్కొండ నుండి "తీన్మార్ మల్లన్న" పాదయాత్ర

విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ పిలుపు

సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బీరప్ప నియామకం

ఘనంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన నాయకులు





సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 05: తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17న గోల్కొండ నుండి నిర్వహించ తలపెట్టిన తీన్మార్ మల్లన్న పాదయాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ?సంగారెడ్డి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమక్షంలో బీరప్పను సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ ?కార్యక్రమంలో రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పునరంకితం కావాలని, ఈనెల 17న ప్రారంభం కానున్న పాదయాత్రకు భారీ ఎత్తున ప్రజలను, యువతను సమీకరించి విజయవంతం చేయాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గద్దం సుధాకర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ నవాజ్ అలీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి, మునిపల్లి మండల అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్స్ ప్రదానోత్సవం




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బాలాపూర్ మండలంలోని లార్డ్స్ గ్రూప్ అఫ్ స్కూల్స్ లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ స్కూల్స్ ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంతింతై, వటుడింతై అన్న చందంగా ఒక్క బ్రాంచ్ నుండి వివిధ శాఖలు గా అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతున్న మా లార్డ్స్ విద్యా సంస్థలకు ఉపాధ్యాయులే వెన్నుముక లాంటి వారని, వారిని సత్కారించడం ఎంతో ఆనంద దాయకం అన్నారు. ప్రపంచంలో అన్ని రంగాలలో నైపుణ్యులను తయారు చేసే కార్మికుడే ఉపాధ్యాయుడు అని, పాఠశాల అనేది నిత్య కర్మాగారం అనీ, అలాంటి పవిత్ర వృత్తిని ఎంచుకున్న మా ఉపాధ్యాయులు ధన్యజీవులు అన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, వివిధ బ్రాంచిల ప్రిన్సిపాళ్ళు, ఇంచార్జిలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు...

## గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు తప్పక పాటించాలి:సిఐ తిరుపయ్య





**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోనీ ఆర్యవైశ్య భవనంలో వినాయక చవితి పండుగ సందర్భంగా శాంతి సమావేశాన్ని రూరల్ సీఐ తిరుపయ్య,పిట్లం ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహిం చారు.వినాయక చవితి పండుగను ప్రశాంతంగా,సురక్షితంగా జరుపుకోవాలని తెలిపారు.బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య,పిట్లం ఎస్ఐ అంజనేయులు,పిట్లం సర్పంచ్ శేఖర్,మండలంలోని వివిధ గ్రామాల పెద్దలు,ప్రజాప్రతినిధులు మరియు గణేష్ మండపాల నిర్వాహకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ....వినాయక చవితి ఉత్సవాలను శాంతియు తంగా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.గణేష్ మండపాల ఏర్పాటు,మైక్‌లు/సౌండ్ సిస్టమ్ వినియోగం, ఊరేగింపు,ట్రాఫిక్ నియంత్రణ మరియు నిమజ్జనం తదితర అంశాల్లో పోలీసుల సూచనలు మరియు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.భక్తులు, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరిస్తూ వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో, శాంతియు తంగా మరియు సోదరభావంతో జరుపుకోవాలని తెలిపారు.ఉత్సవాల పేరుతో ఇతరులకు ఇబ్బందులు కలిగించోద్దని,రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం: దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లిలో విద్యార్థులు, యువతతో బీఆర్ఎస్ పోరుబాట ర్యాలీ**



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ // సెప్టెంబర్ 05 ( న్యూస్) :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటమా డుతోందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాసరి మనోహర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రకటిం చిన 420 హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.?స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన కమాన్, జెండా చౌరస్తా, పెద్ద మసీదు, అమర్‌నగర్ చౌరస్తా మీదుగా అయ్యప్ప స్వామి ఆలయం వరకు సాగింది. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు ఐదు వేల మంది విద్యార్థులు, యువకులు తరలిరావడంతో పట్టణ వీధులు నినాదాలతో దద్దరిల్లాయి.?అనంతరం ఏర్పాటు చేసిన సభలో దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. అధికారంలోకి రావడానికి అమలుకు సాధ్యంకాని హామీలిచ్చి నేడు యువతను నట్టేట ముంచారని ఆరోపించారు. ఏటా రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి ప్రధాన వాగ్దానాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా పూర్తిస్థాయి ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టకపోవడం నిరుద్యోగులను మోసగించ డమేనని మండిపడ్డారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని, యూత్ కమిషన్ ఏర్పాటు, వడ్డీలేని రుణాలు, ఎలక్ట్రిక్ స్కూటర్ల హామీలను తక్షణమే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.?కేసీఆర్ పాలనలో ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపడుతూనే, మరోవైపు ఐటీ, పారిశ్రామిక రంగాల విస్తరణతో ప్రైవేటు ఉద్యోగాల కల్పన జరిగిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ 420 హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, మండలాల నాయకులు, విద్యార్థి, యువజన విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రకు సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన సేవలు మరువలేనివి

**సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలలో బండి రమేష్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 05 (క్రైమ్ మిర్రర్) :**కూకట్ పల్లి నియోజకవర్గం, భరత్ నగర్‌లోని గవర్నమెంట్ పబ్లిక్ స్కూల్ లో భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యారంగ అభివృద్ధికి, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రకు సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏబీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, ఏఎంసీ ఛైర్మన్ పుష్పారెడ్డి, టెంపుల్ ఛైర్మన్ మూర్తి, వెంకటేష్ యాదవ్, బాలరాజు, క్రాంతి, రమణ, సంతోష్ తదితరులతో పాటు ఉపాధ్యాయులు రత్నారావు, లక్ష్మీ, రాజారావు మరియు పలువురు పాల్గొన్నారు



# కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ విమర్శలు అర్థరహితం..

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లారం వెంకటరెడ్డి



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం దగా ప్రభుత్వం అంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం వెంకటరెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మహిళల సంక్షేమం, యువతకు ఉపాధి, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం" అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమం--అభివృద్ధిని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. పదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన వారు.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. శంకర్‌పల్లి మండలంలో కూడా సీఎం రేవంత్ రెడ్డి సహకారం తో ఎమ్మెల్యే యాదయ్య అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, గ్రామాలు, మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.. ఎవరిది మాటల ప్రభుత్వం, ఎవరిది చేతల ప్రభుత్వమో ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచి పనిచేస్తోంది. ప్రతిపక్షాల విమర్శలకు ప్రజల అభివృద్ధే మా సమాధానం అని బొల్లారం వెంకటరెడ్డి స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయం కోసం ప్రతి 15 రోజులకోసారి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మట్టి మాఫియాపై 'కన్ను' కుట్టిన అంధుడు!

**కళ్లున్నా చూడని అధికారులు.. ఆధారాలతో నిలదీసిన దివ్యాంగుడు**

**రోజుకు 150 ట్రిప్పుల అక్రమ రవాణా.. నిమ్మకు నీరెత్తిన యంత్రాంగం**

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా స్పందన శూన్యం? రాంరెడ్డి ఆవేదన**



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ // సెప్టెంబర్ 05 ( న్యూస్ ) :** జిల్లాలో అక్రమ మట్టి, మొరం మాఫియా పగటిపూటే విచ్చలవిడిగా చెలరేగిపోతుంటే, బాధ్యతగల అధికారులు మాత్రం కళ్లప్పగించి చోద్యం చూస్తున్నారని శాంతానగర్‌కు చెందిన దివ్యాంగుడు (అంధుడు) సానికొమ్ము రాంరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నేను కంటిచూపు లేని అంధుడినైనా అక్రమాలపై ఆధారాలు తీసి పోరాడుతున్నా.. కానీ, కళ్లున్న అధికారులు మాత్రం చేష్టలుడిగి చూస్తున్నారు" అంటూ ఆయన యంత్రాంగం నిర్లక్ష్యాన్ని నిలదీశారు. శనివారం జిల్లా ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. పెద్దపల్లి పరిధిలోని బొంపల్లి, కన్నాల, మద్దికుంట, ప్రాంతాల్లో ప్రతిరోజూ వేకువజామున 6 గంటల నుంచే జేసీబీలు, టిప్పర్ల రొద మొదలవుతోందని, నిత్యం 100 నుంచి 150 ట్రిప్పుల అక్రమ మట్టి తరలిపోతోందని రాంరెడ్డి ఆరోపించారు. నెల రోజులుగా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసినా, వాట్సాప్‌లో ఆధారాలు పంపినా ఫలితం లేకుండా పోయిందన్నారు. మైనింగ్ అధికారులకు ఫోన్ చేస్తే పోలీసులను ఆశ్రయించాలంటున్నారని, పోలీసులేమో తమ పరిధి కాదని దాటవేస్తున్నారని మండిపడ్డారు. రూరల్ ఎస్సై, సిబ్బంది కళ్ల ముందే వాహనాలు రయ్‌మంటూ దూసుకెళ్తున్నా పట్టించుకోకపోగా, ప్రశ్నిస్తే స్థానిక సీఐ తన ఫోన్ నంబర్‌నే బ్లాక్ లిస్ట్‌లో పెట్టారని వాపోయారు. అక్రమ రవాణా వెనుక కీలక రాజకీయ నాయకులు, వారి పీఏల హస్తం ఉండటం వల్లే అధికారులు చర్యలు తీసుకోవడానికి భయపడుతున్నారని రాంరెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న ఈ దందాపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. భోంపల్లి, కన్నాల పరిసరాల్లో తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలి. రాత్రిళ్లు, వారాంతాల్లో రెవెన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులతో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి. అక్రమ తవ్వకాలకు వాడుతున్న వాహనాలు, జేసీబీలను సీజ్ చేసి, బాధ్యులపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టాలి.

# రామప్ప దేవాలయంలో సోమసూత్ర పునరుద్ధరణ





**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్ (రామప్ప) :** మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయ గర్భాలయంలో అభిషేకాల జలాన్ని బయటకు పంపే సోమసూత్రాన్ని భారత పురావస్తు సర్వేక్షణ (ఎ ఎస్ ఐ ), హైదరాబాద్ సర్కిల్ వారు శనివారం విజయవంతంగా పునరుద్ధరించారు. దశాబ్దాల కాలం క్రితం సోమసూత్రం మూసుకుపోవడం వల్ల ఆగమ శాస్త్ర ప్రకారం అభిషేకాలు నిర్వహించిన నీటిని అర్చకులు సిబ్బంది ఎత్తి బకెట్లు, బిందెలతో బయట పారబోసేవారు. దేవాధాయ శాఅధికారులు, అర్చకులు, భక్తుల విన్నపం మేరకు శుక్ర, శని వారం రెండు రోజులు ఈ పునరుద్ధరణ పనులను విధ్వంసం లేని, శాస్త్రీయ పరిరక్షణ పద్ధతులను అవలంబించి చేపట్టారు ఆధునిక పరికరాల ఉపయో గించారు . ఈ ప్రక్రియలో:

- అంతర్గత అడ్డంకులకు సంబంధించి శాస్త్రీయ 3డి మ్యాపింగ్,
- ఎండోస్కోపిక్ కెమెరాలు మరియు గొప్రో కెమెరాలతో రియల్-టైమ్ మానిటరింగ్ స్క్రీన్ల ద్వారా తనిఖీ,
- దేవాలయ అసలు నిర్మాణానికి ఎటువంటి నష్టం కలగకుండా సాఫ్ట్-డ్రిల్లింగ్ విధానంలో పొరలు పొరలుగా అడ్డంకులను జాగ్రత్తగా తొలగించారు.

ఈ పనులు తెలంగాణ ప్రభుత్వ దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో, ఎ ఎస్ ఐ హైదరాబాద్ సర్కిల్ బృందం ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించబడ్డాయి. పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఇప్పుడు సోమసూత్రం పూర్తిగా పనిచేసే స్థితిలో ఉంది, భక్తులు ఎటువంటి ఆటంకం లేకుండా ఆగమ శాస్త్ర ప్రకారం అభిషేకాలు నిర్వహించుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో పురావస్తు శాఖ డీఈ కృష్ణ చైతన్య, సీఏ లు మల్లేష్, అజిత్, వంశీకృష్ణ, దేవాదాయ శాఖ ఈవో ఇమ్మడి భాస్కర్ అర్చకులు, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది, తథితరులు పాల్గొన్నారు.




# లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు

**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 05 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కోర్టులో జాతీయ న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్12 తేదీన లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జి -కామ్ - జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇంచార్జ్ జడ్జ్ కె నిరోషా శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా వివిధ రకాల పెండింగ్ కేసులు కోర్టుకు వెళ్లకముందు ఉన్న వివాదాలను పరస్పర అంగీకారంతో, సత్వరంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. రాజీకి అవకాశం ఉన్న కేసుల్లో ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో తమ వివాదాలను పరిష్కరించుకోవచ్చు అని దీనివల్ల సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు, దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియకు ప్రత్యామ్నాయంగా సులభమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమకు సంబంధించిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునేందుకు మందమర్రి కోర్టు కి రావలసిందిగా పేర్కొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందుతున్న హోం గార్డులకు ఆత్మీయ వీడ్కోలు



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ సెప్టెంబర్ 5 న్యూస్ :** రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీసు శాఖలో గత 35 సంవత్సరాలుగా హోం గార్డులుగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న జె. రామయ్య (హోం గార్డు నంబర్: 256), మంచిర్యాల జిల్లా పరిధిలో,పి. సత్తయ్య (హోం గార్డు నంబర్: 249), గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా పరిధిలో సేవలందించిన సందర్భంగా ఇద్దరికీ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వారికి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,హోం గార్డ్స్ ఆర్ఐ పెద్దన్న, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్,ఇన్‌స్పెక్టర్ ఎం.తిరుపతి, ప్రధాన కార్యదర్శి జె. అంజనేయులు, సంయుక్త కార్యదర్శి కె.ఓంకార్, సభ్యులు,హోం గార్డ్స్ ఇన్‌చార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హక్కులు - చట్టాలపై అవగాహన అవసరం

**సుల్తానాబాద్‌లో మహిళా సాధికారత సదస్సు**

**జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ**

**జెండర్ స్పెషలిస్ట్ భూపల్లి సంస్కృతి**

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ , సెప్టెంబర్ 05, న్యూస్:** మహిళల హక్కులు, భద్రత, సమగ్ర వికాసం సాధించినప్పుడే సమాజం వేగంగా అభివృద్ధి చెందుతుందని, మహిళా సాధికారత అనేది కేవలం ఒక శాఖ బాధ్యత మాత్రమే కాక ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ పేర్కొన్నారు. స్థానిక సుల్తానాబాద్ మండల సమాఖ్య కార్యాలయంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మరియు జెండర్ స్పెషలిస్ట్ భూపల్లి సంస్కృతి హాజరై ప్రసంగించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు,పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఇంకా కొనసాగుతున్న లింగ వివక్షను వీడి, ఆడపిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కోరారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా మహిళలు తమ హక్కులను రక్షించుకోవచ్చని తెలిపారు. ఆపద సమయంలో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్లు --- 1098 (చైల్డ్ హెల్ప్ లైన్), 181 (ఉమెన్ హెల్ప్ లైన్), 112 (ఎమర్జెన్సీ రెస్పాన్స్), 14567 (సీనియర్ సిటిజన్స్), 155326 ల వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు. మహిళల ఆరోగ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వక్తలు సూచించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు అందించే హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రాముఖ్యతను, ఋతుక్రమ సమయంలో పాటించాల్సిన పరిశుభ్రతను వివరించారు. నవజాత శిశువులకు ముర్రుపాలు పట్టడం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, "పోషణ మాస ఉత్సవాల" ముఖ్య ఉద్దేశాన్ని సభకు విశదీకరించారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతమై అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు ఏ పీ ఎం నరసమ్మ, కనకయ్య, కమ్యూనిటీ







కోఆర్డినేటర్లు (సి సి) శ్రీధర్, అరుణ, అనసూర్య, జ్యోతిలతో పాటు మండల సమాఖ్య ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్వశక్తి సంఘాల మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లిటిల్ స్టార్స్ హైస్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి** పట్టణంలోని స్థానిక లిటిల్ స్టార్స్ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్థానిక హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ షకీల్ పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఈ విద్యా సంవత్సరానికి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఆనంద్ కుమార్, జానీ, అర్చన, జయశ్రీ, శిరీష, రేష్మిలకు అవార్డులు అందజేసి ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుల సేవలను అభినందిస్తూ వారి కృషి విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం దక్కడం అదృష్టం

**పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం: గడ్డమీది బాలరాజు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 05 (క్రైమ్ మిర్రర్) :** జగద్గిరిగుట్టలోని సంస్కృతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డమీది బాలరాజుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాల్ అహ్మద్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక చేతుల మీదుగా బాలరాజు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందడం తనకు ఎంతో గర్వకారణమని, అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా నివసించే ప్రాంతంలో తక్కువ ఫీజులతో పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను అందించడం తనకు ఎంతో సంతృప్తి నిస్తోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నాణ్యమైన ప్రైవేటు విద్య సామాన్య కుటుంబాలకు భారంగా మారుతున్న తరుణంలో, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల స్థోమతకు అనుగుణంగా తక్కువ ఫీజులతో విద్యను అందించేందుకు తమ పాఠశాల ద్వారా కృషి చేస్తున్నామని చెప్పారు. విద్యాబోధనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నందుకు లభించిన గుర్తింపుగా ఈ పురస్కారాన్ని భావిస్తున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయడంతో



పాటు, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడానికి కృషి చేస్తానని బాలరాజు స్పష్టం చేశారు. తన సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యేలా చొరవ చూపిన జిల్లా ట్రస్మా, కుత్బుల్లాపూర్ ట్రపసా నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు బాలరాజును అభినందించారు

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ బైక్ ర్యాలీ

## కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ బైక్ ర్యాలీ

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపణలు..

## ప్రజా సమస్యలపై పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరిక





**క్రైమ్ మిర్రర్ షాబాద్, సెప్టెంబర్ 5:** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. షాబాద్ మండలంలోని నాగర్‌గూడ నుంచి షాబాద్ పట్టణం వరకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా బైక్ ర్యాలీ చేపట్టారు. పార్టీ జెండాలు చేతబట్టి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం షాబాద్‌లోని స్టార్ గార్డెన్‌లో బీఆర్ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

**హామీల అమలులో కాంగ్రెస్ విఫలం**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించకుండా నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

**శాంతిభద్రతలపై ఆందోళన**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై కూడా బీఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి పూర్తిస్థాయి హోంమంత్రి లేకపోవడం వల్ల శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. షాబాద్ మండలంలో వరుసగా చోటుచేసుకుంటున్న హత్యలు, ఇతర ఘటనలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. ప్రజలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె డిమాండ్ చేశారు.

**ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారు**

కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు, మహిళలకు ఇచ్చిన హామీలు, రైతులకు సంబంధించిన సమస్యలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని డిమాండ్ చేశారు. యువత, మహిళలు, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పోతుందా.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆమె కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**పోరాటాన్ని ఉధృతం చేస్తాం**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, గ్యారెంటీలను ఇకనైనా పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. భవిష్యత్‌లో నిరసనలు, ధర్నాలు, దీక్షలు నిర్వహించి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తామని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో షాబాద్ మండలంలో బీఆర్ఎస్ చేపట్టిన బైక్ ర్యాలీ, సమావేశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సక్రమంగా ఏ ఒక్కటి నెరవేర్చలేదు

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు

## ఇతర నియోజకవర్గాలకు చెందిన వారికి ఇళ్లు కేటాయించినట్లు ఆధారాలతో సహా చూపించేందుకు సిద్ధం

## కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 05 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలన, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మూసాపేట్ డివిజన్‌లో మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహం నుండి జనతా నగర్ చిత్తారమ్మ గుడి వరకు నిరసన ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై, నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత ఆరు గ్యారంటీలను నమ్మి ఓట్లేసిన ప్రజలను నేడు ఆ పార్టీ పూర్తిగా వంచించిందని, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా నెరవేర్చలేకపోయిందని, మహాలక్ష్మి, చేయూత వంటి పథకాలన్నీ కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. రూ.4 వేల పింఛన్, ఇందిరమ్మ ఇళ్ల వంటి హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో మంత్రి పొంగులేటి అవకతవకలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే ఆరోపించారు. సొంత నియోజకవర్గానికి కాకుండా ఇతర నియోజకవర్గాలకు చెందిన వారికి ఇళ్లు కేటాయించినట్లు ఆధారాలతో సహా చూపించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలైన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి, లేనిపక్షంలో ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుంది అని ఆయన హెచ్చరించారు. ఈ అసమర్ధ ప్రభుత్వం నివాస గృహాలను 22 ఏ నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను పీడిస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త సతీష్ అరోరా, డివిజన్ మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి తిరుపతి, ముఖ్య నాయకులు, మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాలెడ్జ్ ఐకాన్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 05 (క్రైమ్ మిర్రర్):** పాధ్యాయుల సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ సూరారంలోని నాలెడ్జ్ ఐకాన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు ఎంతో ఆనందోత్సాహాలతో పాటు భావోద్వేగంగా సాగాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించడం నిలిచింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లోకి వెళ్లి, వివిధ అంశాలను ఎంతో ఆత్మవిశ్వాసంతో, చక్కగా వివరించారు. వారు పాఠాలను చాలా చక్కగా, అర్థమయ్యే విధంగా బోధించడంతో ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి పాఠాలు బోధించడం ద్వారా గురువుగా ఉండటం వెనుక ఉన్న బాధ్యత, సహనం, కృషిని విద్యార్థులు అనుభవించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయుల పట్ల మరింత గౌరవాన్ని కలిగించింది.

ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గల ప్రేమ, గౌరవం కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ ఆశీర్వాదాలను తీసుకున్నారు. తమకు అండగా నిలిచి, ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రోత్సహించినందుకు ప్రధానోపాధ్యాయురాలు, కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ గారుకు విద్యార్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ "ఉపాధ్యాయుడు కేవలం పాఠాలను బోధించే వ్యక్తి కాదు... ఒక విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి. ఒక మంచి ఉపాధ్యాయుడు అందించే జ్ఞానం, విలువలు మరియు ప్రోత్సాహం విద్యార్థి జీవితాన్ని జీవితాంతం ప్రభావితం చేస్తాయి. ఈరోజు మీరు ఉపాధ్యాయులుగా మారి తరగతులు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది. ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి వారి బాధ్యతను అర్థం చేసుకోవడం మీకు ఒక గొప్ప అనుభవం. భవిష్యత్తులో మీరు ఏ రంగంలో ఉన్నా, మీకు జ్ఞానాన్ని అందించిన గురువులను ఎప్పటికీ గౌరవించాలి" అని అన్నారు.

"ప్రతి విద్యార్థిలో ఒక మంచి భవిష్యత్తు దాగి ఉంది. ఆ భవిష్యత్తును వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులది. విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, మానవతా విలువలను నేర్చుకున్నప్పుడే విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వాన్ని సాధిస్తాడు" అని ఆయన పేర్కొన్నారు. వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థుల సందడి, ఆనందం మరియు గురువుల పట్ల వారి ప్రేమాభిమానాలతో నిండిపోయింది. గురువు--శిష్యుల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన ఈ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అందరి హృదయాలను హత్తుకున్నాయి.



## భూ భారతి పేరుతో భూముల హక్కులను హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### భూముల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ నిరంతర పోరాటం చేస్తాం

### బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్

**బాలానగర్, సెప్టెంబర్ 05 (క్రైమ్ మిర్రర్) :** భూ భారతి పేరుతో పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతులకు చెందిన భూములను సెక్షన్ 22ఏ పరిధిలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన 'ఛలో ఇందిరాపార్క్--మహా దీక్ష' కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ పాల్గొన్నారు. ప్రజల భూముల హక్కులను పరిరక్షించడంతో పాటు రైతులు, సామాన్య ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు బీజేపీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఆయన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు సంబంధించిన భూములపై హక్కులను కాపాడేందుకు బీజేపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని కాంచి మహేందర్ పేర్కొన్నారు. పేదలు, రైతులు, మధ్యతరగతి కుటుంబాల భూ హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల భూముల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.


## ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పడమే కాకుండా వారిలోని సృజనాత్మకత, సమాజ నిర్మాణానికి బాటలు వేస్తారు

### బాలానగర్ పోలీసుల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ లో గురువులకు సన్మానం, విద్యార్థులకు అవగాహన



**బాలానగర్, సెప్టెంబర్ 05 (క్రైమ్ మిర్రర్) :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బాలానగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేశ్ ఆదేశాల మేరకు బాలానగర్ లా అండ్ ఆర్డర్ సీఐ జి. ప్రశాంత్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ జి. ప్రశాంత్ మాట్లాడుతూ "విద్యార్థులకు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందిస్తూ సమాజ నిర్మాణానికి పునాదులు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవి. 'ఒక ఉపాధ్యాయుడు వందలాది మంది భవిష్యత్తును తీర్చిదిద్దగలడు' అన్న సూక్తిని నిజం చేస్తూ, రేపటి పౌరులను తీర్చిదిద్దుతున్న గురువులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన ముఖాముఖిలో ఇరువురు సీఐలు విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ధరించడం, మైనర్ డ్రైవింగ్ చేయకపోవడం, రోడ్డు భద్రతా నియమాలు పాటించడంపై మార్గదర్శనం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితులతో ఓటీపీలు, బ్యాంకు వివరాలు పంచుకోవద్దని హెచ్చరించారు. మాదకద్రవ్యాల నివారణ, అవగాహనలో భాగంగా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, అత్యవసర సమయాల్లో భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని లేదా '100 / 1930' సాయం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు ఆసక్తికరంగా సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్వేతా, పాఠశాల ప్రధానోపాధ్యాయిని (హెచ్ఎం) అరుణ జ్యోతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయం ను సందర్శించిన జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా( జి ఏస్ ఐ) అధికారులు



**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్ ( రామప్ప ) :** మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను శనివారం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అడిషనల్ డైరెక్టర్ జనరల్ వివి ముఘల్, డిప్యూటీ డైరెక్టర్ శేషాసాయి లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. . ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. . అనంతరం రామప్ప చెరువు సందర్శించారు. వారి వెంట జీ ఎస్ ఐ అధికారులు, సిబ్బంది, ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలిసులు అరుణ్, శ్రీకాంత్, బద్రు, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం దక్కడం అదృష్టం

**పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం: గడ్డమీది బాలరాజు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 05 (క్రైమ్ మిర్రర్) :** జగద్గిరిగుట్టలోని సంస్కృతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డమీది బాలరాజుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాల్ అహ్మద్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక చేతుల మీదుగా బాలరాజు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందడం తనకు ఎంతో గర్వకారణమని, అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా నివసించే ప్రాంతంలో తక్కువ ఫీజులతో పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను అందించడం తనకు ఎంతో సంతృప్తి నిస్తోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నాణ్యమైన ప్రైవేటు విద్య సామాన్య కుటుంబాలకు భారంగా మారుతున్న తరుణంలో, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల స్థోమతకు అనుగుణంగా తక్కువ ఫీజులతో విద్యను అందించేందుకు తమ పాఠశాల ద్వారా కృషి చేస్తున్నామని చెప్పారు. విద్యాబోధనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నందుకు లభించిన గుర్తింపుగా ఈ పురస్కారాన్ని భావిస్తున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయడంతో పాటు, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడానికి కృషి చేస్తానని బాలరాజు స్పష్టం చేశారు. తన సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యేలా చొరవ చూపిన జిల్లా ట్రస్మా, కుత్బుల్లాపూర్ ట్రపసా నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు బాలరాజును అభినందించారు.

# ఆమీన్పూర్ లో అక్రమ నిర్మాణాలపై కొరడా..

**అనుమతులు లేని సెల్లార్ సీజ్!**

**రాజేశ్వరి--హుడా లేఔట్‌లో టౌన్ ప్లానింగ్ అధికారుల మెరుపు దాడులు**

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**



అమీన్‌పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 05: అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. వరుస దాడులతో నిబంధనలు ఉల్లంఘించే వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూ చర్యలు ముమ్మరం చేశారు. అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని రాజేశ్వరి హుడా లేఔట్‌లో ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఓ సెల్లార్‌ను శనివారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సీజ్ చేశారు. మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నిబంధనలను బేఖాతరు చేస్తూ చేపట్టిన సెల్లార్ నిర్మాణాన్ని గుర్తించి తక్షణమే సీజ్ చేసి, పనులను నిలిపివేశారు. ?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపాలిటీ నుంచి ముందస్తు అనుమతి పత్రాలు పొందకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని స్పష్టం చేశారు. డివిజన్ వ్యాప్తంగా అక్రమ లేఅవుట్లు, నిబంధనలు పాటించని కట్టడాలపై ప్రత్యేక నిఘా ఉంచామని, రానున్న రోజుల్లో తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

# 22-ఏ నిషేధిత భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

**ఇంద్రాపార్క్ వద్ద బీజేపీ మహా దీక్షకు కూకట్‌పల్లి నుంచి భారీగా తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు**

**రైతుల భూములపై అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం: వడ్డేపల్లి రాజేశ్వరరావు**



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 05 (క్రైమ్ మిర్రర్) :** 22-ఏ నిషేధిత భూముల జాబితా నుంచి రైతులు, సామాన్య ప్రజలకు చెందిన భూములను తొలగించి వారికి న్యాయం చేయాలని, భూ భారతి పోర్టల్‌లో నెలకొన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీజేపీ ఆధ్వర్యంలో ఇంద్రాపార్క్ వద్ద నిర్వహించిన మహా దీక్షకు కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు బైక్‌లు, కార్లతో భారీ ర్యాలీగా ఇంద్రాపార్క్‌కు చేరుకుని మహా దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. రైతులు, సామాన్యుల భూ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. 22-ఏ నిషేధిత భూముల జాబితాలో రైతులు, సామాన్యులకు చెందిన భూములు ఉండటంతో వారు ఏళ్ల తరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు హక్కులు ఉన్నప్పటికీ భూములను విక్రయించుకోలేక, రిజిస్ట్రేషన్లు చేసుకోలేక అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని తెలిపారు. రైతుల భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించి, వారికి సంపూర్ణ హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని వారు పేర్కొన్నారు. అలాగే భూ భారతి పోర్టల్‌లో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను తక్షణమే పరిష్కరించి, భూ సంబంధిత సేవలను రైతులకు సులభంగా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితిని తొలగించి, పారదర్శకంగా, వేగంగా పరిష్కారం చూపాలని కోరారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. "రైతులు, సామాన్యుల భూముల విషయంలో ఎలాంటి అన్యాయం జరిగినా బీజేపీ చూస్తూ ఊరుకోదు. రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాడుతుంది. 22-ఏ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని స్పష్టం చేశారు. ఈ మహా దీక్షలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళా నాయకులు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో గొప్పది

**గాంధీజీ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం**



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** గురువుల పట్ల తమకున్న గౌరవాన్ని చాటుతూ శనివారం గాంధీజీ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు గురువులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ముందుగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమకు విద్యాబుద్ధులు నేర్పుతూ, మంచి మార్గంలో నడిపిస్తున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి అంశాలను కూడా నేర్పుతున్నారని తెలిపారు. అనంతరం ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. విద్యార్థులు చూపిన అభిమానం, ఆత్మీయత తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సామల వెంకటేశం, చిలుకూరి రామేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. నాంపల్లి: గురువుల పట్ల తమకున్న గౌరవాన్ని చాటుతూ శనివారం గాంధీజీ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు గురువులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ముందుగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమకు విద్యాబుద్ధులు నేర్పుతూ, మంచి మార్గంలో నడిపిస్తున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి అంశాలను కూడా నేర్పుతున్నారని తెలిపారు. అనంతరం ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. విద్యార్థులు చూపిన అభిమానం, ఆత్మీయత తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సామల వెంకటేశం, చిలుకూరి రామేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాపూర్ మొదటి అంగన్‌వాడీలో ఉత్సాహంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు...!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో భావితరాలకు తొలి అక్షర జ్ఞానాన్ని అందిస్తూ, పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తున్న అంగన్‌వాడీ ఉపాధ్యాయుల వేడుకలను తిరుమలాపూర్ అంగన్‌వాడీ మొదటి కేంద్రం టీచర్ లాల్ బీ ఘనంగా నిర్వహించినరు. సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్రంలోని చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లలు తమ చేతుల్లో స్లేట్లు, అక్షరాల పలకలు పట్టుకుని ఉపాధ్యాయులపై తమ ప్రేమను చాటుకున్నారు. అభం శుభం తెలియని చిన్నారులకు ఆటపాటలతో పాటు చదువు నేర్పిస్తున్న టీచర్ల సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. చిన్నారుల నవ్వులు, ఉపాధ్యాయుల ఆప్యాయతల నడుమ ఈ వేడుక అత్యంత ఆనందకరంగా ముగిసింది.

# జోరుగా అమీన్‌పూర్--శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులు

**రోడ్డు పై ఉన్న నిర్మాణాలు శరవేగంగా తొలిగింపు.. 150 ఫీట్లకు రహదారి పెంపు.. ట్రాఫిక్ కష్టాలకు చెక్!**



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 05: అమీన్‌పూర్ నుంచి చందానగర్ శ్రీదేవి థియేటర్ వరకు ఉన్న ప్రధాన రహదారిని 150 ఫీట్లకు విస్తరించే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ విస్తరణలో భాగంగా లింగంపల్లి ఎక్స్‌రోడ్ వద్ద రహదారికి ఆటంకంగా ఉన్న నిర్మాణాల కూల్చివేత ప్రక్రియ కొనసాగుతోంది. అమీన్‌పూర్ టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు మధ్య ఈ తొలగింపు చర్యలు చేపట్టింది. ?గత కొన్నేళ్లుగా ఈ మార్గంలో విపరీతమైన ట్రాఫిక్ రద్దీతో నిత్యం ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 150 ఫీట్ల విస్తరణ పనులు పూర్తయి రోడ్డు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే వాహనాల రాకపోకలు సులభతరమై, శాశ్వతంగా ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అధికారులు అంటున్నారు. దీనికి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# జనార్ధన్ రెడ్డి కి ఎంపీ చామల పారామర్శ

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామసహాయం జనార్దన్ రెడ్డి ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డీ శనివారం పరామర్శించారు. జనార్దన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నూక కిరణ్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి, మాజీ మండల పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, బిక్కుమళ్ళ గ్రామ సర్పంచ్ రామ సహాయం మమత-అనుప్ రెడ్డి, ఉప సర్పంచ్ మద్దెల ధనమ్మ- గంగరాజు, మాజీ సర్పంచ్ బొల్లేపల్లి అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు జహంగీర్, ఇమ్మరెడ్డి మహేష్ రెడ్డి, జటంగి గణేష్ యాదవ్, చురకంటి చంద్రారెడ్డి, ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నాలుక అదుపులో పెట్టుకో..బట్టలు చింపుకున్నా పీకేదేమీ లేదు

## బాల్క సుమన్‌పై ఎంపీ వంశీకృష్ణ ఘాటు వ్యాఖ్యలు



**రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 5 (క్రైమ్ మిర్రర్):** మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత బాల్క సుమన్ వైఖరిపై పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన వీడియో ప్రకటనలో బాల్క సుమన్‌ను ఉద్దేశించి ఆయన ఘాటుగా,తీవ్ర పదజాలంతో హెచ్చరికలు జారీ చేశారు.

**"10 ఏళ్లు ఏమీ చేయలేకే ఇంట్లో కూర్చోబెట్టారు"**

"10 సంవత్సరాలు పదవిలో ఉండి ఎంపీగా, ఎమ్మెల్యేగా పనిచేసినా ప్రజలకు నయా పైసా పని చేయలేదని, చేతగాని దద్దమ్మవని నిన్ను ఈరోజు ప్రజలు ఓడగొట్టి ఇంట్లో కూర్చోబెట్టారు. ఏదో ఒక అటెన్షన్ కోసం 'పట్టాలు వీకేస్తాం, బాంబులు పేల్చేస్తాం, అని మాట్లాడుతున్నావు. గత రెండు మూడు రోజులుగా కేటీఆర్ నిన్ను నైట్ కూర్చోబెట్టి చాకిరీ చేయించుకోవడానికి పిలవడం లేదేమో.. వివేకన్నను తిడితే మళ్లీ కేటీఆర్ పిలిచి ఒక డ్రింక్ పోయించుకుంటాడు, సేవ చేయించుకుంటాడు అనే ఆశతో నోరుజారుతున్నావు" అని ఎంపీ తీవ్రంగా విమర్శించారు.

**"వీడియోలు డిలీట్ చేయమని అడుక్కున్న రోజులు మర్చిపోయావా?"**

బాల్క సుమన్ చేసే చిల్లర పనులన్నీ వీడియో రికార్డింగ్‌లతో సహా తమ దగ్గర ఉన్నాయని ఎంపీ తెలిపారు. "గతంలో నా ఇజ్జత్ పోతది, ఆ వీడియోలను, ఛానల్లలో వార్తలను డిలీట్ చేయించమని వివేకన్నకు పర్సనల్ గా ఫోన్ చేసి అడుక్కున్న రోజులు మర్చిపోయావా? చెన్నూరులో చిన్న పిల్లల నుంచి ఉద్యోగాల కోసం ప్రయత్నించే యూత్ వరకు నీ ఆరాచకాలు అన్నీ ఇన్నీ కావు. అందుకే ప్రజలు నిన్ను తుక్కతుక్కగా ఓడగొట్టారు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

**"రూ. 10 వేల లంచం తీసుకున్న చరిత్ర నీది"**

సుమన్ అవినీతి అక్రమాలపై ఎంపీ మాట్లాడుతూ.. "దళిత బిడ్డవు అని చెప్పుకోవడానికి సిగ్గుచేటు. ఒక ఎంపీ లెటర్ లేదా ఎమ్మెల్యే లెటర్ ఇవ్వడానికి ప్రజల దగ్గర రూ. 10 వేల లంచం తీసుకున్న చరిత్ర నీది. ఇసుక దందా, సింగరేణి దందా, బూడిద దందా చేశావు. రూ. 10 వేల నుంచి లక్ష రూపాయిల వరకు వసూలు చేసి ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశావు. ఎవడైనా మాట్లాడితే కేసులు పెట్టించావు. ఆడబిడ్డలపై నీ ఆరాచకాలు చెప్పాలంటే అసహ్యమేస్తోంది" అని మండిపడ్డారు.

**"నువ్వు ఎంత లొల్లి పెట్టినా ఇక్కడ పీకేదేమీ లేదు"**

"మీ కేటీఆర్ పిల్లలు, నీ పిల్లలు మాత్రమే మంచి స్కూళ్లకు పోవాలా? తెలంగాణ పిల్లలు జర్మనీ, జపాన్, అమెరికాలు పోవద్దా? నువ్వు బట్టలు చింపుకొని ఎంత అరిచినా కేటీఆర్, కేసీఆర్ నిన్ను చూసి డ్రింక్ పోయడానికి పిలుస్తారేమో గానీ, నీ స్టేటస్, లెవెల్ అంతే అని వాళ్లకు కూడా తెలిసిపోయింది. నువ్వు ఎంత లొల్లి పెట్టినా ఇక్కడ పీకేది లేదు, చేసేది ఏమీ లేదు" అంటూ ఎంపీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**"నోరు అదుపులో పెట్టుకో.. ఖబర్దార్!"**

చివరగా హెచ్చరిస్తూ.. సంవత్సరానికి 25 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మేము కృషి చేస్తుంటే, తిన్నది అరక్క ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడుతున్నావు. నాలుక అదుపులో పెట్టుకో సుమన్ బిడ్డ.. ఎక్కువ మాట్లాడితే మంచిగా ఉండదు. ఇట్లనే ప్రవర్తిస్తే రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలు నిన్ను శాశ్వతంగా ఇంట్లోనే కూర్చోబెడతారు. ఖబర్దార్ సుమన్ అంటూ ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో అన్ని గ్రామాల లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో అర్హులైన సమండ జాతికి సంక్షేమ ఫలాలను అందించామని నేడు రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి ఒక్క అర్హత కలిగిన కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. పది సంవత్సరాల పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంలో విఫలమయ్యిందని,గత పాలనలో జరిగిన పొరపాట్లను దృష్టిలో ఉంచుకొని పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామా సర్పంచులకు నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేందర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ శ్రీధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, మాజీ అధ్యక్షులు గూడ వీరేశం,మండల యూత్ అధ్యక్షులు పిప్పల శ్రీనాథ్,సర్పంచులు పల్లె ఆనంద్ కుమార్,సురేష్ రెడ్డి, భాస్కర్ గౌడ్, అఖిల్ రెడ్డి, నరేందర్ రెడ్డి,నాగేశ్వర్ నాయకులు రావుల పెంటయ్య, గిరి యాదవ్, పర్వతాలు, రాములు, తుమ్మల గోపాల్, అనసూయమ్మ, రాణి, రాజేందర్ రెడ్డి,వట్టల లింగం, ఇబ్రహీం వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

## వెంకటాపూర్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్ :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాధిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సీతక్క తనయులు సూర్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం సూర్య మాట్లాడుతూప్రతి గురువును దేవునితో సమానంగా చూడాలి. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో గొప్పది. తల్లిదండ్రులు జన్మనిస్తే, గురువులు జీవితాన్ని ఇస్తారు అని అన్నారు. గురువుల సేవలను కొనియాడిన ఆయన, విద్యార్థులు గురువులను గౌరవిస్తూ, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ఎస్ ఐ చల్లా రాజు , ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కోటి, సీనియర్ నాయకులు శ్రీను గ్రామకమిటీ అధ్యక్షులు జాకీర్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, యువ నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ లోని స్థానిక కృష్ణవేణి ప్రతిభ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన వేడుకలకు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కరస్పాండెంట్ టి. శ్రీధర్ మాట్లాడుతూ బోధన వృత్తికి మించిన పవిత్ర వృత్తి మరొకటి లేదని, సమాజాన్ని జ్ఞానవంతం చేసేది గురువులేనని అన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాధాకృష్ణన్ ఆశయాలను అనుసరిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.






## తిరుమలాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల తిరుమలాపూర్ అంగన్‌వాడీ రెండవ కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా మరియు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారులు అంగన్‌వాడీ టీచర్ తమ శుభాకాంక్షలు తెలుపుతూ ఎంతో సంతోషంగా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మొదటి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు చిన్న చిన్న స్లేట్లు, అక్షరాల బోర్డులు పట్టుకుని ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను తెలియజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. సమాజ నిర్మాణంలో, చిన్నారుల ప్రాథమిక విద్య మరియు ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని ఈ కార్యక్రమంలో కొనియాడారు. చిన్నారుల కేరింతలు, ఉపాధ్యాయుల ఆప్యాయతల మధ్య జరిగిన ఈ వేడుక అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ,రజిత సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఈదమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొనజాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపూరశీ



**యాదాద్రి భువనగిరి జిల్లా:** సంస్థాన్ నారాయణపూరశీ మండల గుడిమల్కాపురం గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ఈదమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ (శీనన్న) ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఈదమ్మ తల్లి ఆశీస్సులు గుడిమల్కాపురం గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈదమ్మ దేవత ప్రతిష్ఠ మహోత్సవం ఎంతో భక్తి శ్రద్ధలతో జరగడం అభినందనీయమన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు జాజుల శ్రీనివాస్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిజిఎఫ్ఎస్ఎల్ నూతన సైంటిఫిక్ అధికారులకు ఫౌండేషనల్ శిక్షణ విజయవంతంగా పూర్తి



### శాస్త్రీయ నిబద్ధత, ఖచ్చితత్వం, నిష్పాక్షికతతో విధులు నిర్వహించాలి


### పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లబోరేటరీలో నూతనంగా నియమితులైన 53 మంది సైంటిఫిక్ అధికారులకు ఆర్‌బివిఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో గత నెల 18వ తేదీ నుంచి 5వ తేదీ వరకు నిర్వహించిన రెండు వారాల రెసిడెన్షియల్ ఫౌండేషనల్ ట్రై నింగ్ ప్రోగ్రామ్ విజయవంతంగా ముగిసింది. శిక్షణ ముగింపు కార్యక్రమంలో టిజిపిఎ డైరెక్టర్ అభిలాష బిస్త్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన సైంటిఫిక్ అధికారులను అభినందిచంఆరు. ఆమె మాట్లాడుతూ ఫోరెన్సిక్ సైన్స్ నేర దర్యాప్తులో అత్యంత కీలకమైన భాగమని, సౌంటిఫిక్ అధికారులు తమ విధులను అత్యంత బాధ్యతాయుతంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని సూచించారు. ఫోరెన్సిక్ ఆధారాలను శాస్త్రీయ ప్రమాణాలతో పరిశీలించి, ఖచ్చితత్వంతో పని చేయడం ద్వారా న్యాయ వ్యవస్థకు విశ్వసనీయమైన సేవలు అందించాలని అన్నారు. ఫోరెన్సిక్ సైన్స్‌లో శాస్త్రీయ నిబద్ధత, ఖచ్చితత్వం, నిష్పాక్షికత, వృత్తిపరమైన నైతికతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. దర్యాప్తు అధికారులు, ఇతర సంబంధిత



విభాగాలతో సమన్వయంతో పని చేస్తూ శాస్త్రీయ ఆధారాల ద్వారా నేర దర్యాప్తును బలోపేతం చేసి, న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడం ద్వారా టిజిఎఫ్ఎస్ఎల్‌లో నూతన సైంటిఫిక్ మానవ వనరులు మరింత బలోపేతం కావడంతో పాటు రాష్ట్రంలో ఫోరెన్సిక్ సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ట్రై నీ అధికారులు గురు పూఇజోత్సవంను పురస్కరించుకొని గురువులు డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్లులను సన్మానించారు. అనంతరం ట్రై నీ అధికారులకు డైరెక్టర్ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మురళీధర్, వెంకటేశ్వర్లు, ఆర్.కె.ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ కే.ధనజ, వేమా శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, నరహరి, డిఎస్‌పిలు సతీష్, అమృతారెడ్డి, రామారావు, తోట శ్రీనివాసులు, జగదీష్ ఇతర ఫ్యాకల్టీ సభ్యులు, అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురా లైన జ్యోతిని ఘనంగా సన్మానించిన వనపర్తి ఎమ్మెల్యే



**వనపర్తి: సెప్టెంబర్ 5 క్రైమ్ మిర్రర్:** సమాజ పురోగతిలోనూ, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలోనూ ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మదనపురం మండలం దుప్పల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న ఎ. జ్యోతిని ఆయన ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, జ్ఞాపికలను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యా రంగానికి ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అపారమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులు మరియు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివేకానంద యువ కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా వంగరి రఘు



**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం వివేకానంద యువ కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా వంగరి రఘు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యువ కేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షులు గొల్లూరి యాదయ్య సాగర్,ప్రధాన కార్యదర్శి సురపల్లి వెంకటేశం,కోశాధికారి రాపర్తి కరుణాకర్ గౌడ్,సభ్యులు,రాపర్తి రమేష్ గౌడ్,పాలకూర్ల వెంకటేష్ గౌడ్,వీరమల్ల జంగయ్య గౌడ్,సురేపల్లి శివాజీ,విడం సాయి కిషోర్,నెర్లకంటి నాగరాజు,సింగం భాస్కర్,మొగుదాల వెంకటేష్ గౌడ్,మద్ది సంజీవ,పాలకూర్ల శివ,కోగూరి శ్రవణ్ కుమార్,గొల్లూరు సాయి,అచ్చిని ప్రవీణ్,దూసరి వెంకటేష్ గౌడ్,అచ్చిని రవి,సింగం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు




# అమీన్పూర్‌లో నాడు హైడ్రా..! నేడు 22ఏ భయం..!!

రాత్రికి రాత్రే తుగ్లక్ నిర్ణయాలు

ప్రభుత్వ వైఫల్యానికి ప్రజలు బలవ్వాలా?

హెచ్ఎండీఏ అనుమతులున్నా నిషేధమా?

ధనికులకో న్యాయం.. మధ్యతరగతికో న్యాయమా?

పరిష్కరించకపోతే ఇందిరాపార్కు వద్ద మహాధర్నా!

బాధితుల పక్షాన బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుంది

మెదక్ ఎంపి రఘునందన్ రావు




పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 05: ప్రభుత్వమే చేతులారా అనుమతులిచ్చి ప్రజలు సర్వస్వం అమ్ముకుని కొనుక్కున్నాక ఇప్పుడు నిషేధిత జాబితాలో ఎలా పెడతారు? ప్రభుత్వ చేతగానితనానికి, అధికారుల తప్పులకు అమాయక ప్రజలను బలిచేస్తారా?" అంటూ మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పటాన్‌చెరు పరిధిలోని జేపీ కాలనీ డివిజన్, సింపోనీ పార్క్ హోమ్స్‌లో 22ఏ నిషేధిత జాబితాతో నలిగిపోతున్న బాధితులను ఆయన శనివారం పరామర్శించారు. వారి కష్టాలను స్వయంగా తెలుసుకుని ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. 2013లోనే హెచ్ఎండీఏ నుంచి అన్ని అనుమతులు పొందిన 55 ఎకరాల వెంచర్‌ను, 10 సర్వే నంబర్ల పరిధిలోని ఆస్తులను ఏకపక్షంగా 22ఏ నిషేధిత జాబితాలోకి ఎలా నెడతారని ప్రశ్నించారు. అధికారుల మధ్య సమన్వయం లేకపోతే ప్రజల గొంతు కోస్తారా? అంటూ విరుచుకుపడ్డారు. రాత్రికి రాత్రే తీసుకునే ఇలాంటి పిచ్చి నిర్ణయాలతో వేలాది కుటుంబాల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేశారన్నారు. నేడు 22ఏ పేరిట తెలంగాణ ప్రజలను నడిరోడ్డుపైకి తెస్తున్నారని విమర్శించారు. బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చి, జీవితకాల సంపాదనను ధారబోసి కొనుక్కున్న సొంతింటిని నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను వేధించడమే ప్రజాపాలనా? అంటూ రేవంత్ సర్కారుపై తన పదునైన మాటల తూటాలతో విరుచుకుపడ్డారు. పెద్ద పెద్ద రియల్ ఎస్టేట్ మాఫియా జోలికి పోలేని సర్కారు.. రెక్కలకష్టంతో గూడు కట్టుకున్న మధ్యతరగతి ప్రజలపై ప్రతాపం చూపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివక్షను బీజేపీ చూస్తూ ఊరుకోదని సింపోనీ పార్క్ హోమ్స్ బాధితుల తరఫున రాజీలేని పోరాటం చేస్తామని రఘునందన్‌రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే మేల్కొని 22ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే, బాధితులను వెంటబెట్టుకుని హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద మహాధర్నా చేపట్టి ప్రభుత్వ మెడలు వంచుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సింపోనీ పార్క్ హోమ్స్ బాధితులు, స్థానిక బీజేపీ నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి: జూనియర్ సివిల్ జడ్జ్ నిరోష

**మందమర్రి సెప్టెంబర్ 5 (క్రైమ్ మిర్రర్):** మందమర్రి నూతన కోర్టు ప్రాంగణంలో ఈ నెల 12న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జూనియర్ సివిల్ జడ్జి నిరోషా తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు ప్రి-లిటిగేషన్ కేసులను ఇరు వర్గాలు పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవడానికి ఇదో మంచి అవకాశమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవుతాయన్నారు. దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియలతో పనిలేకుండా ఇరు పక్షాల సమ్మతితో వివాదాలు త్వరితగతిన ముగుస్తాయని వివరించారు. రాజీ మార్గం వల్ల ఇరు వర్గాల మధ్య వైషమ్యాలు తొలిగి, భవిష్యత్తులో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయని చెప్పారు. మందమర్రి పరిసర ప్రాంత ప్రజలు, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి నిరోషా కోరారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సామ సవేందర్ రెడ్డి



**నూతనకల్( క్రైమ్ మిర్రర్) :** మండల పరిధిలోని ఎర్రపహాడ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సామ సవేందర్‌రెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవార్, డీఈవో అశోక్ లు ఘనంగా సన్మానించి సన్మాన పత్రం అందజేశారు. పాఠశాలలో నూతన అడ్మిషన్లు పెంచేందుకు వేసవి సెలవుల్లోనూ వివిధ గ్రామాల్లో మైక్ ప్రచారం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు నవోదయ గురుకుల పోటీ పరీక్షల్లో శిక్షణ ఇస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని అధికారులు అభినందించారు. జాతీయ పండుగల వేళ గ్రామ ప్రజలందరినీ పాల్గొనేలా చేసి స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించడం. వివిధ పోటీలు నిర్వహించి దాతల ద్వారా బహుమతులను అందజేసి విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సామ సవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం బాధ్యతలను మరింత పెంచాయని, విద్యాభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాపూర్ ఉర్దూ మీడియం పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం మరియు యూనిఫామ్‌ల పంపిణీ....!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ ఉర్దూ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మరియు విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కాశ అంజలి గంగాధర్, ఉప సర్పంచ్ అంజనేయులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు నూతన యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం మరియు గ్రామ పెద్దలు అందిస్తున్న సహకారాన్ని ఈ కార్యక్రమంలో వివరించారు. నూతన యూనిఫామ్‌లు అందుకున్న విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ ఈ వేడుక అత్యంత వైభవంగా ముగిసింది.



# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## విద్యార్థుల సమస్యలపై రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్ మహా ర్యాలీ, ధర్నా



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు పిలుపు మేరకు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ఆదేశాలతో విద్యార్థుల సమస్యలపై రాజేంద్రనగర్‌లో మహా ర్యాలీ, ధర్నా నిర్వహించారు. రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తా నుంచి బుద్వేల్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు బీఆర్ఎస్ శ్రేణులు, విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం నిర్వహించిన మహాధర్నాలో ప్రభుత్వ తీరుపై నాయకులు, విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, మాజీ శాసనమండలి చైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. గతంలో రాహుల్‌గాంధీ సమక్షంలో నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటించి, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు తదితర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు కావస్తున్నప్పటికీ పేద, మధ్యతరగతి విద్యార్థులకు హామీ ఇచ్చిన విద్యా సదుపాయాలు అందడం లేదని వారు ఆరోపించారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయని ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు నిరంతరం ఉద్యమిస్తాయని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్--అత్తాపూర్ సర్కిళ్ల సమన్వయకర్త కోలన్ సుభాష్‌రెడ్డి, కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, నరేందర్ (చిన్న), కొనమోళ్ల శ్రీనివాస్, పోయిల జీవన్‌దాస్, ముక్రమ్, జహీరుద్దీన్, నయీమ్ భాయి, ఎడ్లకాడి సూర్యం, వీర్లపల్లి నవీన్, ఎర్రోళ్ల యాదయ్య, వెంకటరెడ్డి, తిరుపతిరెడ్డి, నోముల రాము యాదవ్, రమేష్ ముదిరాజ్, ప్రేమ్ గౌడ్, రవీందర్, బండ్ల నరేందర్‌తో పాటు వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాటేదాన్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

### ఉట్టి కొట్టడంలో యువత సందడి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్ డివిజన్‌లో శ్రీకృష్ణాష్టమి పర్వదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలకు కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కోలాట నృత్యాలు, శక్తి వేషాలు, విద్యార్థుల ప్రత్యేక నృత్య ప్రదర్శనలు, డీజే వాయిద్యాలతో వేడుకలు సందడిగా సాగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'జై శ్రీకృష్ణ' నినాదాలతో పరిసరాలను మార్మోగించారు. శ్రీకృష్ణ తులాభారం కార్యక్రమం సైతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ.. సర్వమానవాళికి దిక్సూచిగా నిలిచిన శ్రీకృష్ణ భగవానుడి జన్మాష్టమి వేడుకలు కాటేదాన్ డివిజన్‌లో ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. వేడుకలను కన్నుల పండువగా నిర్వహించిన భక్తులు, వివిధ సంఘాల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీకృష్ణుడు తన లీలల ద్వారా జ్ఞానం, భక్తి, యోగం, మోక్షానికి సంబంధించిన సందేశాలను మానవాళికి అందించారని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత సందేశాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించేలా ప్రేరణ పొందాలని అన్నారు. ప్రతి సంవత్సరం కృష్ణాష్టమి వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జంపుల భగవాన్ దాస్, లక్ష్మణ్ నాయక్, వెంకటరమణ గుప్తా, అశోక్ కుమార్, సెంట్రింగ్ శంకర్, నరసింహ, కింగిరి శేఖర్, ప్రవీణ్, సన్నీ, రామకృష్ణ, నరేష్, శ్రీను, రవి, తిమ్మప్ప, సంతోష్, రాజు , సురేష్, జితేష్, దీపక్, వికాస్, ఇస్మాయిల్ రాజు, సోను, వేదాంత, వినోద్, దిలీప్, ఆకాష్, వరుణ్‌తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## కాటేదాన్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### రామకృష్ణ హిల్స్ విద్యానికేతన్ వద్ద ఉట్టి కార్యక్రమం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని కాటేదాన్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ హిల్స్ విద్యానికేతన్ హైస్కూల్ వద్ద ఉట్టి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కె. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఉట్టి కార్యక్రమంలో స్థానికులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి భక్తి, సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బోనేష్, నివాస్, సిద్ధు, రఘు, చింటూ, సాయి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో ఘోర ప్రమాదం

### - వెనుక నుంచి బైక్‌ను ఢీకొన్న కారు..

### - బైక్‌పై వెళ్తున్న మహిళ మృతి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అప్రోచ్ రోడ్డులోని ఆర్ఓబీ యూటర్న్ సమీపంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెనుక కూర్చొని ప్రయాణిస్తున్న పుల్లమోని రాధిక (33) మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఉదయం సుమారు 6:43 గంటల సమయంలో రాధిక బైక్ నంబర్ టిఎస్07హెచ్ఎక్స్0918పై పిలియన్ రైడర్‌గా ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో టిజి07ఎక్స్8636 నంబర్ గల కారు వేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ వెనుక నుంచి బైక్‌ను బలంగా ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. కారు ఢీకొనడంతో రాధిక తీవ్రంగా గాయపడ్డారు. ముఖ్యంగా తల, ముఖానికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే వైద్యులు ఆమెను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి కారణమైన కారు, డ్రైవర్‌కు సంబంధించిన వివరాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.